## అగ్ని గుండాలతో ముగిసిన బ్రహ్మోత్సవాలు



16లో.. ఏడు లక్షల వీరన్న భక్తులు దర్శనం




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 19, జనవరి 2025 | 16 పేజీలు


# మావోయిస్టు అగ్రనేత మృతి..?

- బడే చొక్కారావు దామోదర్ మృతి..
- మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ..
- చొక్కారావు మృతితో స్వగ్రామంలో విషాదఛాయలు...
- చొక్కారావు పై 50 లక్షల రివార్డు...







2 లో..

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త: నా కళ్లు పోయే... కాళ్లు పోయే... చేతులు పోయే..ఇంటికి రా... కొడుకా.. చావుకు దగ్గరవుతున్నా.. నీ ముఖం చూడాలని ఉంది ఇంటికి రా బిడ్డ... అన్న ఆ తల్లి ఆవేదన అరణ్య ఆరోధనగానే మిగిలిపోయింది.పోరు కన్నా... ఊరు మిన్న... మన ఊరికి తిరిగి రండి... అని మావోయిస్టు ఉద్యమంలో ఉన్నవారిని జనజీవన స్రవంతిలోకి తీసుకొచ్చేందుకు పోలీసు శాఖ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ..



भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)

दक्षिण बस्तर डिविजनल कमेटी

दिनांक: 18 जनवरी

शोषण के खिलाफ संघर्ष जिंदाबाद!

क्रांतिकारी अभिवादन के साथ...

गंगा

सचिव

दक्षिण बस्तर डिविजनल कमेटी

भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)

## ఉత్తీర్ణత శాతం పెంపుపై.. ఫోకస్

- ఇక పకడ్బందీగా పరీక్షలు
- ప్రణాళిక అమలుకు చర్యలు
- 90శాతం హాజరు ఉండాలి
- ప్రత్యేక తరగతులు కొనసాగించాలి
- లెక్చరర్లకు సెలవులు ఇచ్చేది లేదు
- ఇక ఇంటర్ బోర్డు నుండే పరీక్షల నిర్వహణ పరిశీలన
- కళాశాలలను తనిఖీ చేస్తున్న అధికారులు



2 లో..

ప్రభాతవార్త, హనుమకొండ బ్యూరో: ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలతో పాటు థియరీ పరీక్షలు కూడా అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంతోపాటు మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆయా జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులను ఇంటర్ బోర్డు అధికారులు ఆదేశించారు. ఈ క్రమంలో గత రెండు రోజులుగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తనిఖీలు ప్రారంభమయ్యాయి. జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులతో పాటు ఇంటర్ బోర్డు అధికారులు సైతం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు ఈ రెండు మాసాలు క్రమం

## సర్వేలో వేగం పెంచాలి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : సర్వే పూర్తి చేయుటకు రెండు రోజులు మాత్రమే సమయం ఉందని, సర్వే లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన లబ్ధిదారులను..

16లో..

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అంగరంగ వైభవంగా అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు, జనవరి 18, ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవ వేడుకలకు అంగరంగ వైభవంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్ డి ఓ వెంకటేష్ లతో కలసి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. వివిధ శాఖల..

16లో..

# ఉత్తీర్ణత శాతం పెంపుపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

తప్పకుండా కళాశాలలకు హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రధాన ఆచా ర్యులు లెక్చరర్స్ పై ఉంటుందని అధికారులు ఆదేశించారు. వార్షిక పరీక్షలు పూర్తి అయ్యేంత వరకు లెక్చరర్స్ కు సెలవులు కూడా ఇవ్వవద్దని బోర్డు అధికారులు ఆదేశించారు. ప్రత్యేక తరగతులను కొనసాగించాలని సూచించారు. కళాశాలల ప్రారంభ సమయానికి ముందు గంటసేపు కళాశాలల సమయం ముగిసిన అనంతరం మరో గంటసేపు ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. 90 శాతం విద్యార్థుల హాజరు శాతము ఉండేలా ప్రధాన ఆచార్యులు చూడకపోతే వారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. 90 రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. సదరు ప్రణాళిక ప్రకారం మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి చర్చించాలని బోర్డు అధికారులు సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలలకు హాజరు అయ్యేలా తల్లిదండ్రులతో మాట్లాడాల్సిన బాధ్యత ప్రధాన ఆచార్యులపై ఉంటుంది. సిలబస్ను వెంటనే పూర్తి చేసి రివిజన్ చేయాలని వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సబ్జెక్టులలో వారు ప్రతిభను చాటేలా చూడాలన్నారు. మానసిక ఒత్తిడికి గురి అయ్యే విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించాలి. అవసరమైతే సైకాలజిస్టులతో కౌన్సిలింగ్ ఇప్పించాలి. కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ప్రయోగశాలల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రాక్టీస్ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఇంటర్ బోర్డు అధికారులు ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు కళాశాలలను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు రిపోర్టు బోర్డు అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. ఇంటర్మీడియట్ లో సైన్స్ సబ్జెక్టులతో పాటు ఇంగ్లీష్ సబ్జెక్టు కూడా ప్రయోగ పరీక్షలు గత విద్యా సంవత్సరం నుండి నిర్వహిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష ఉంటుంది. ఈ క్రమంలో ప్రయోగ పరీక్ష నిర్వహణకు లెక్చరర్స్ ఇప్పటినుంచే విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. పరీక్షల పకడ్బందీ నిర్వహణలో భాగంగా హైదరాబాదులోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అక్కడి నుండే అన్ని జిల్లాల వారీగా ప్రయోగ పరీక్షలు జరిగే తీరును పర్యవేక్షిస్తారు. కళాశాలలోని సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ను అనుసంధానం చేస్తారు. ఇంటర్ బోర్డు నుండే పరీక్షల నిర్వహణ తీరుతెన్నులనుపరిశీలిస్తారు. ల్యాబ్స్లో ఒక కెమెరా ల్యాబ్ ముందు మరో కెమెరా ఏర్పాటు చేస్తారు. సీసీ కెమెరాలను కమాండెంట్ కంట్రోల్ సెంటర్తో అనుసంధానం చేసి పరీక్షల పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమిస్తారు. ప్రయోగశాలలో సీసీ కెమెరాలు ఇంటర్ బోర్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు అనుసంధానం నిమిత్తం అధికారులు టెండర్లను కూడా ఆహ్వానించారు. ప్రాక్టికల్ పరీక్షలు అవగానే సదరు కెమెరాలను తిరిగి తీయని పరీక్షలు జరిగే కేంద్రాలలోని ఆవరణలో ప్రశ్నాపత్రాలు తెరిచే గదుల్లో ఏర్పాటు చేస్తారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల్లోని ముఖ్యమైన ప్రాంతాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ఇంటర్ బోర్డు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రైవేటు కాలేజీల్లో యాజమాన్యాలు సొంతంగా ఏర్పాటు చేసుకునే సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేస్తారు. ప్రైవేటు కాలేజీల్లో కూడా పకడ్బందీగా ప్రాక్టికల్ థియరీ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు దృష్టి సారించారు. ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి 3 నుండి 22వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ మేరకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. థియరీ పరీక్షలు మార్చి 5 నుండి ప్రారంభం కానున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఈ విద్యా సంవత్సరం ఇంటర్ పరీక్షలు సీసీ కెమెరాలు నడుమ ఒకవైపు థియరీ మరోవైపు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. 90 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయనున్నారు.

# మావోయిస్టు అగ్రనేత మృతి...

మొదటి పేజీ తరువాయి

ఎస్పీ శబరీష్ దామోదర్ తల్లి బతుకమ్మను డిసెంబర్ 27న కలిసినప్పుడు ఆమె ఎస్పీ శబరిష్ తో అన్న మాటలివి...మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి కార్యదర్శి బడే చొక్కరావు అలియాస్ దామోదర్ తల్లి వృద్ధాప్యం, అనారోగ్యంతో అవస్థలు పడుతున్న ఆ తల్లి తన కొడుకు కోసం కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న దృశ్యం నాడు చూపురులను కంటతడి పెట్టించింది. ఇంటికి రా కొడుకా.. అని ఆ తల్లి పిలుపునిచ్చి నెలరోజులు గడవకముందే ఎదురు కాల్పులలో మృతి చెందిన సమాచారంతో ఈ ఇంట విషాదఛాయలు ఆలముకున్నాయిఛత్తీస్ ఘఢ్ లో జరిగిన భారీ ఎన్కౌంటర్ లో తెలంగాణ మావోయిస్టు పార్టీ కీలక నేతలను కోల్పోయింది.ఈ ఘటనతో మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ములుగు జిల్లా ఒక్కసారి ఉలిక్కిపడింది.ఎన్నో ఏళ్లుగా దళంలో ఉన్న దామోదర్ ఈ ఎదురు కాల్పుల ఘటనలో మృతి చెందాడన్న వార్తతో ఏజెన్సీ ప్రాంతంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారని తెలుస్తోంది.ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామనివాసి చొక్కారావుతో పాటు మరో తెలుగు నేత నర్సింహారావు రావు కూడా ఉన్నట్లు దక్షిణ బస్తర్ కార్యదర్శి గంగా పేరిట విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.బడే చొక్కారావు అలియాస్ దామోదర్ ఎదురు కాల్పులలో మృతిచెందిన విషయం ధ్రువీకరించారు. ఆయనతో పాటు మరో 18 మంది మావోయిస్టులు కూడా మృతిచెందారు.ఈ విషయాన్ని స్వయంగా మావోయిస్టు పార్టీనే నిర్ధారించింది.దామోదర్ తో పాటు పాటు ఏకంగా ఒకేసారి 17 మంది మావోయిస్టులు మృతిచెందడం మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బే అని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.దాదాపు 30 ఏళ్ల పాటు వివిధ హోదాలలో ఆ పార్టీలో పనిచేశారు.ఆరు నెలల క్రితమే రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన చొక్కారావుపై రూ.50 లక్షల రివార్డు ఉంది.

# అవగాహన సదస్సుకు హాజరు కావాలి



కేసముద్రం, జనవరి 18, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉపాధ్యాయ అవగాహన సదస్సుకు ఉపాధ్యాయులు తరలిరావాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి వెంకట్రాంనర్సయ్య కోరారు. ఈమేరకు శనివారం కేసముద్రం విలేజి హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో అవగాహన సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సులో ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర–సమకాలీన కర్తవ్యాలు, వృత్తి నిబద్ధత–పాఠశాలల పరిరక్షణ అనే అంశాలపై వక్తలు అవగాహన కల్పించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు గుండు సురేందర్, వీసం నర్సయ్య, వెలమాల భాస్కర్, శ్రీనివాస్, రమేష్, శిరీష, రోజారాణి, పద్మ, నాగమణి పాల్గొన్నారు.

# గుడుంబా కేంద్రాలపై దాడులు

కేసముద్రం, జనవరి 18, ప్రభాతవార్త

మండలంలోని గిర్నిబావితండా, అమీనాపురం, ఎన్టీఆర్ నగర్, బ్రహ్మంగారితండ గ్రామాల్లో శనివారం ఎక్సైజ్ పోలీసులు గుడుంబాదాడులు నిర్వహించారు. సోదాలు జరిపి పంచదార పానకం ధ్వంసం చేయడంతో పాటు కాచి సిద్దంగా ఉంచిన గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. సదరు వివరాలను గూడూరు ఎక్సైజ్ సిఐ ఎన్ భిక్షపతి విలేకరులకు తెలిపారు. ఈ గ్రామాల్లో జరిపిన దాడుల్లో 200 లీటర్ల చెక్కర పానకం ధ్వంసం చేసి 12 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒక కేసు నమోదు చేసి నూనె ముత్తమ్మ, బానోతు నిర్మలలను కేసముద్రం తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. నాటు సారా కేంద్రాలపై, నాటుసారా ముడి సరుకు రవాణాదారులపై నిఘా పెంచినట్లు



తెలిపారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ దాడులు విస్తృతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ రాజేశ్వరి, సిబ్బంది సుధాకర్, నరేష్, గద్దర్, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

# పోలీసులను ఆశ్రయించిన కోస్టా ఇన్వెస్ట్మెంట్ ఆప్ బాధితులు

*జనగామ టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :*

అధికమొత్తంలో ఆదాయం వస్తుందని నమ్మిన కొందరు పెట్టుబడి పెట్టి మోసపోయి చివరకు పోలీసులను ఆశ్రయించిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి బాధితులు కోకల నాగరాజు, కామునిు నవీన్కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు జనగామ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.. జనగామ పట్టణానికి చెందిన తోకల శ్రీధర్, చేర్యాల మండలం ఆకునూరుకు చెందిన ఎండి.ఇక్రముద్దీన్ అనే వ్యక్తులు జనగామలోని కొందరి ద్వారా కోస్ట్ ఆఫ్ వెల్కమ్ కంపెనీకి సంబంధించిన వారిగా పరిచయం చేసుకొని కొందరు వ్యక్తుల ద్వారా పెట్టుబడి పెట్టించి తరువాత కొన్నిరోజుల నుంచి వీరికి డబ్బులు రాకపోవడంతో జనగామ పట్టణానికి చెందిన వ్యక్తులు పట్టణానికిచెందిన శ్రీధర్, ఎండి.ఇక్రముద్దీన్లను అడగ్గా దానితో మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పడంతో బాదితులు కోకల నాగరాజు, కాముని నవీన్కుమార్తోపాటు మరికొంతమంది శనివారం పోలీస్స్టేషన్ను ఆశ్రయించారని తెలిపారు. కాగా, ప్రజలు అధిక డబ్బులు వస్తాయని ఆశపడి ఎటువంటి యాప్లో పెట్టుబడి పెట్టకూడదని, ఇలాంటి మోసాలపట్ల ప్రతీ ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు.



# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్పోలీసుల దాడులు

తరిగొప్పుల, జనవరి 18 ప్రభాతవార్త :

ఎక్సైజ్ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల మేరకు జనగామ ఎక్సైజ్ సూపరిండెంట్ పర్యవేక్షణలో జరిగిన స్పెషల్ డ్రైవ్లో భాగంగా తరిగొప్పుల మండలపరిధిలోని అంకుశాపూర్, బొత్తల పర్రె, భోజ్యాతండా, వాచ్యతండా, ఎర్రకుంట తండాలలోని గుడుంబా తయారు చేసే స్థావరాలలో పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా బొత్తలపర్రె గ్రామానికి చెందిన భూక్య కమల, భూక్య లచ్చుమ్మ, అంకుశాపూర్ గ్రామానికి మూడవత్ లక్ష్మణ్లపై కేసునమోదు చేసి వారినుండి ఆరులీటర్ల నాటు సారాయి, ఐదుకిలోల పట్టిక స్వాధీనం చేసుకుని, 250లీటర్ల బెల్లం పానకం పట్టుబడిన స్థలంలోనే ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ భాస్కరరావు తెలియజేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ నరేష్, ఎండి.యాకూబ్, వి.శ్రీనివాస్, దస్తగిరి, సలీం పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సాయం

*గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన బొబ్బిలి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను బిఆర్ఎస్పార్టీ నాయకులు శనివారం పరామర్శించారు. ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు బియ్యం సాయంగా అందించారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి రహీంపాషా, చీదురు వెంకన్న, కాల్సాని వేణుమాధవరెడ్డి, భూక్య సురేష్నాయక్, కటార్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# కేసముద్రంలో ఎన్టీఆర్ వర్ధంతి



కేసముద్రం, జనవరి 18, ప్రభాతవార్త

దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 29వ వర్ధంతిని శనివారం కేసముద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, కార్యదర్శి ఎండి ఇమామ్ పాల్గొన్నారు.

## బిసిలకు అధిక ప్రాధాన్యత
### -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్

*మరిపెడ,జనవరి18,(ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్రంలో బిసి కులాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారి అభివృద్దే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం బిసి సంక్షేమ సంఘం క్యాలెండర్-2025ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ కులస్తులైనా ఐక్యంగా ఉండి పోరాడితే తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. రాష్ట్రంలో 60శాతం బిసి నాయకులే ఉన్నారన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగాని వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, నియోజకవర్గ బిసి అధ్యక్షులు ముత్యం రాకేష్, మండల బిసి అధ్యక్షుడు ఉప్పల రమేష్, భరత్, పవన్, అర్జున్, సాయి, ఉమేష్ పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

*మహబూబాబాద్ రూరల్,జనవరి18,(ప్రభాతవార్త):*



తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేడు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఉదయం 10గంటలకు నూతన ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సంఘం మండల అధ్యక్షుడు గణపురం బిక్షపతి తెలిపారు. శనివారం సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై నూతన ఉపాధ్యాయులకు అవగాహన కలిగి ఉండాలని ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర-సమకాలిన కర్తవ్యాలు అనే అంశంపై ఏపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.నర్సింహారెడ్డి, వృత్తి నిబద్ధత-పాఠశాలల పరిరక్షణ అనే అంశంపై సంఘం పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు ఉపన్యాసం ఇవ్వనున్నట్లు తెలిపారు. నూతన ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సారెడ్డి రామలింగారెడ్డి, కొడూరి శ్రీనివాస్, ఫాతిమా, మల్లిఖార్జున్, నిర్మల, బిక్షం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నందమూరి తారక రామారావును ఆదర్శంగా తీసుకోవాలి

*మరిపెడ,జనవరి18,(ప్రభాతవార్త):*



జాతి ఎన్నేళ్లు అయినా మరవలేని నాయకుడు దివంగత ఎన్.టి రామారావు అని నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని టిడిపి నాయకులు, ఎన్‌టిఆర్ అభిమాని టి.రమేష్ అభిప్రాయపడ్డారు. శనివారం ఎన్‌టిఆర్ 29వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో సేవ చేసిన వ్యక్తి ఎన్‌టిఆర్ అని కొనియాడారు. ఆయన వెండితెరపై రాముడిగా, కృష్ణునిగా చేసిన కళా ప్రదర్శన నిజజీవితంలో దేవుళ్లను సైతం ఆయన రూపంలో ఊహించుకునేలా కట్టిపడేశాయన్నారు. ప్రపంచంలోని తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని టిడిపి పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మంతు, సత్యనారాయణ, వెంకన్న, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి18,(ప్రభాతవార్త):*



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య కోరారు. శనివారం సంఘం కార్యాలయంలో ధర్మారపు ఎల్లేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ భవిష్యత్ కార్యాచరణపై ఈ నెల 25న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేసే వరకు ప్రభుత్వం ఎలాంటి నియామకాలు చేపట్టరాదన్నారు. రాబోయే రోజుల్లో దళితుల అభివృద్ధి కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సహాయనిధి ద్వారా 12లక్షల పథకాన్ని అమలు చేసి దళితులను ఆదుకోవాలన్నారు. రాష్ట్రంలో డప్పులు కొట్టే, చెప్పులు కుట్టే వారికి రూ.4వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను రెగ్యులర్ చేసి పత్రాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టి సబ్‌ప్లాన్ నిధులు వెచ్చించి అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీను, రాధ, సుధ, బాలరాజు, సాంబయ్య, సందీప్, కన్నయ్య, సాలయ్య, శ్రావంతి, జయరాజు, రవి, మాధవి, అరుణ, శ్రీదేవి, నీలమ్మ తద ఇతరులు పాల్గొన్నారు.

## ఆస్తిపన్నులో 50శాతం తగ్గుదల

*మరిపెడ,జనవరి18,(ప్రభాతవార్త):*



మరిపెడ మున్సిపాలిటిని ప్రజలకు ఆస్తిపన్నులో తగ్గుదల కోసం శనివారం మరిపెడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ సింధూర రవినాయక్, కమిషనర్ నరేష్‌రెడ్డిల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిధిలో గృహాలకు ఆస్తిపన్ను 50శాతం తగ్గించాలని కోరుతూ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ ప్రభుత్వానికి సిఫారసు చేశారు. ఇతర మున్సిపాలిటిలోని ఇళ్లకు మరిపెడ మున్సిపాలిటి లోని ఇళ్లకు విపరీతమైన పన్ను వ్యత్యాసం ఉండడంతో ప్రజలు పన్ను చెల్లింపులో ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఇతర మున్సిపాలిటీలతో సమానంగా ఉండాలని లేనిపక్షంలో 50శాతం తగ్గించేలా ప్రభుత్వానికి కౌన్సిల్ నుండి తీర్మాణం చేశారు. డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ సూచన మేరకు వినతిపత్రాన్ని ప్రభుత్వానికి నివేదించారు. ఈ తీర్మాణం సిఎండిఏ కార్యాలయం నుండి అనుమతి పొందితే మున్సిపల్ ప్రజలకు భారీ ఉపశమనం లభించనుంది. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు శ్రీను, లలితవెంకటేశ్వర్లు, సుజాతవెంకన్న, పద్మకోటేష్, శ్రీనివాస్, కిషన్, ప్రగతి శ్రీపాల్‌రెడ్డి, హతిరాం, పరుశురాములు, బక్షం, ఉపేంద్రలింగమూర్తి, కౌసల్యగణేష్, కో ఆప్షన్ సభ్యులు నాగేశ్వరరావు, మక్బూద్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ బిషప్స్ కౌన్సిల్ జిల్లా కమిటీ ఎన్నిక

*బయ్యారం,జనవరి18,(ప్రభాతవార్త):*

బయ్యారం మండలకేంద్రంలోని వెంకట్రాంపురం రోడ్డు పరిధిలోని హోసన్న చర్చి ప్రాంగాణంలో దేవుడి ఆరాధన సమీక్ష సమావేశాన్ని శనివారం చర్చి పాస్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిషప్ రైట్ రేవా డాక్టర్ కె.విక్రమ్‌పాల్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటి జిల్లా అధ్యక్షునిగా బిషప్ జివి ఇశ్రాయెల్, ప్రధాన కార్యదర్శిగా బిషప్ బి.ప్రభాకర్, ట్రెజరర్‌గా బిషప్ దేవిడ్‌రాజు, వైస్ ప్రెసిడెంట్‌గా బిషప్ ఎలీషా రాజు, జాయింట్ సెక్రటరీగా బిషప్ డాక్టర్ లాల్‌సింగ్, ఈసీ మెంబర్లుగా బిషప్ కె.ఎలియా, బిషప్ పి పాల్, బిషప్ ఆనంద్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని మండలాల్లో దైవ సేవకులు అందరూ ఐక్యంగా ఉండి దేవుడి ప్రేమకు నిత్యం కృషిచేయాలని, సమాజంలో మంచి ప్రేమను పంచి యెహోవా దైవ కృపకు పాత్రులు కాగలరని ప్రార్థించాలని దైవ సేవకులకు పిలుపునిచ్చారు.



## అన్నారం షరీఫ్‌ను దర్శించుకున్న సీపీ

*పర్వతగిరి, జనవరి 18, (ప్రభాతవార్త*



మండలంలోని అన్నారం షరీఫ్‌లోని దర్గాలో జరుగుతున్న ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌జా ఐపీఎస్ ఉర్సు దర్గాని సందర్శించారు. మరియు చాదర్, పూలు సమర్పించారు. అలాగే విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాలను ప్రశాంతంగా ఏర్పాట్లు చేశారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం సీపీ పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

*పర్వతగిరి, జనవరి 18, (ప్రభాతవార్త*



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని జిల్లా పరిషత్ సీఈవో గూడూరు రామ్‌రెడ్డి అన్నారు. శనివారం సీకేతండా గ్రామపంచాయతీలో ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలు అయిన రైతు భరోసా, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ లబ్ధిదారుల ఫీల్డ్ వెరిఫికేషన్ చేస్తున్న తీరును పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్, ఏఆవ కస్నా, ఏఈవో స్రవంతి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ రాము తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయాలి

*పర్వతగిరి, జనవరి 18, (ప్రభాతవార్త*

ఈ నెల 20వ తేదిన జరుగబోయే సంస్కృతిక ప్రదర్శనను కనివిని ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని మాసాని గోపాల్, జిల్లా అధికార ప్రతినిధి జిల్లా ధర్మయ్యలు కోరారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 20వ తేదిన జరుగబోయే సంస్కృతిక కార్యక్రమాలకు 20 డప్పులకు తగ్గకుండా రావాలని, మాల సోదరులు అందరూ ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణకు మద్దతినిస్తున్న బీసీ నాయకులను దుర్భాషలాడడం తగదని వెంటనే మీరు జ్ఞానోదయం అయ్యి వర్గీకరణకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నపాక శ్రీనివాస్, జంగిలి బాబు, దెబ్బట నర్సయ్య, బుట్ల మధు, బొట్ల భాస్కర్, నరుకుడు రవి, వల్లందాసు వెంకన్న, మాసాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న పంచాయతీ కార్యదర్శులు

**అడ్డుకున్న వారిపై గొడవకుదిగిన**
**అక్రమ నిర్మాణదారులు**
**కేసులు పెట్టమని ఆదేశించిన**
**మండల పంచాయతీ అధికారి**
**అక్రమ నిర్మాణాల వద్ద ఫ్లెక్సీలు**
**ఏర్పాటు చేసిన జిపి సిబ్బంది**
**నిర్మాణాలు చేపడితే నూతన పిఆర్**
**చట్టం ప్రకారం చర్యలు తప్పవు**
**హెచ్చరించిన మండల**
**పంచాయతీ అధికారి వీరస్వామి**



*కాటారం, జనవరి 18, ప్రభాత వార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం మూల రోడ్డు సమీపంలో గల ప్రభుత్వ భూములలో అక్రమ ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారనే పక్కా సమాచారంతో స్థానిక పంచాయతీ కార్యదర్శితో పాటు ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు బృందంగా ఏర్పడి శనివారం నిర్మాణాలు చేపడుతుండగా అడ్డుకున్నారని మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి తెలిపారు. అడ్డుకున్న వారిపై అక్రమ నిర్మాణాలదారులు ఇబ్బందికర పదజాలంతో గొడవకు దిగినట్లు తెలిపారు. అట్టి వారిపై కేసులు పెట్టమని పంచాయతీ కార్యదర్శికి తెలిపినట్లు మండల పంచాయతీ అధికారి వీరస్వామి తెలిపారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారి వీరస్వామి మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాలు చేస్తూ నోటీసులు ఇచ్చిన లెక్కచేయకుండా పనులు నిలుపుదల చేసి మరల నిర్మాణం చేస్తున్నారని అన్నారు. శనివారం అక్రమ నిర్మాణ పనులను నిలుపుదల చేయుటకు వెళ్లిన పంచాయతీ కార్యదర్శులపై గొడవకు దిగారని వారు తెలిపారు. కావున ఇట్టి పరిణామాన్ని సీరియస్ గా పరిగణించి తెలంగాణ నూతన పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులను ప్రదర్శించారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

*కాటారం, జనవరి 18, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు మామునూరు మరియు చొప్పదండిలలో ప్రవేశాల కొరకు శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం నందు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. భూపాలపల్లి పరీక్షా కేంద్రంలో 240 మంది దరఖాస్తు చేసుకోగా 167 మంది హాజరైనట్లు, 73 మంది గైర్హాజరైనరని తెలిపారు. కాటారం పరీక్షా కేంద్రంలో 115 మంది దరఖాస్తు చేసుకోగా 92 మంది హాజరైనట్లు, 23 మంది గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ మరియు ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి తెలిపారు. రెండు పరీక్షా కేంద్రాలను వారు తనిఖీ చేసి పరీక్ష నిర్వహణ పట్ల మరియు పరీక్షా కేంద్రాలలోని సదుపాయాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. వీరి వెంట చీఫ్ సూపరింటెండెంట్ లు ఉమారాణి, లక్ష్మీ ప్రసన్న, సిఎల్ఓలు షకీల్ అహ్మద్, పి. రమేష్, కుసుమ కృష్ణమోహన్, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## వ్యాధుల నియంత్రణకు గ్రామాలలో కళాజాత బృందంచే అవగాహన

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో క్షయ నివారణ, కుష్టు నివారణ, మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, క్రిమి కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధులు, రక్తహీనత, హెచ్ఐవి, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు, వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల చర్యలు పట్ల కళాజాత ద్వారా కళాజాత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశానుసారం గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో కళాజాత కార్యక్రమాలు చేపట్టడం జరిగినట్లు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన అంబటి పల్లి, ఆజాంనగర్, మహాముత్తారంలలోని 30 గ్రామ పంచాయతీలలో కళా జాత కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అవగాహన కల్పించను న్నట్లు తెలిపారు. ఇట్టి కళజాత కార్యక్రమాలు 18 012025 నుండి 30012025 వరకు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతుందని తెలిపారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

**టిడిపి జిల్లా నాయకుడు ఆర్ పి గణేష్**

*గణపురం జనవరి18 ప్రభాతవార్త*

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఎన్ టి ఆర్ అని టిడిపి జిల్లా నాయకులు రాజ్ పురోహిత్ గణేష్ పేర్కొన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని గణపురం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తెలుగుజాతికి, సంస్కృతికి భాషకు ఎనలేని సేవలందించాడని కొనియాడారు. అంతేకాక సినీ రంగంలో ప్రవేశించి పేద ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపాడని అన్నారు. అదేవిధంగా ముఖ్యంగా యువతకు రాజకీయాలను నేర్పి ఆదర్శవంతమైన పరిపాలన అందించిన మహానుభావుడు వ ఎన్టీఆర్ ఒక్కడేనని పేర్కొన్నారు.

## వెయ్యి గొంతుల లక్ష డప్పుల కళాకారుల జిల్లా అధ్యక్షులుగా దొగ్గెల రవి

*రేగొండ,జనవరి 18 ప్రభాతవార్త :*

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి "లక్ష డప్పుల వెయ్యి గొంతుల డప్పు"ల కళాకారుల సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా భాగిర్తిపేట గ్రామానికి చెందిన దొగ్గేల రవి మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మాదిగ కళామండలి జిల్లా అధ్యక్షులు ఒనపాకల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రేగొండ మండలం భాగిర్తిపేట గ్రామానికి చెందిన రవి ఎంఆర్పిఎస్ ఉద్యమంలో చురుకుగా గత కొన్ని సంవత్సరాలు నుంచి పనిచేయడంతో పాటు, తన డప్పుతో కళ ప్రదర్శనలు ఇస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేయడంతో రవిని గుర్తించి నియమించడం జరిగిందన్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన కళాకారుడు రవి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 వ తేదీన జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తనవంతుగా నిత్యం ఉమ్మడి మండలాలలో కళా ప్రదర్శనలు కొనసాగిస్తానని, అలాగే నా మీద నమ్మకంతో తనకు ఈ పదవి అప్పగించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సభ విజయవంతం కోసం మాదిగ కులాల నుంచి డప్పు కళాకారులందరూ ఇంటికో మనిషి ఒంటికో డప్పు వేసుకొని రావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ మాదిగ, కళాకారులు పాల్గొన్నారు.

## విద్యావిభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా డాక్టర్ విజయలత

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 18 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ విద్యావిభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా హైదరాబాద్ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ విద్యావిభాగ సహాఆచార్యులు డాక్టర్ ఆర్.విజయాలతను రెండు సంవత్సరాలకాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారిచేసారు. డాక్టర్ విజయాలత ప్రస్తుత పాఠ్యప్రణాళిక అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్. రణధీర్‌రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. బోధనా, బోధనేతర సిబ్బంది డాక్టర్ విజయాలతను అభినందించారు.

## తెలుగు ఇంచార్జ్ విభాగ అధిపతిగా ఆచార్య సురేష్‌లాల్

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 18 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగువిభాగ ఇంచార్జ్ అధిపతిగా విశ్వవిద్యాలయ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి. సురేష్‌లాల్‌ను తిరిగి ఉత్తర్వులు వచ్చేవరకు నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారిచేసారు.

# పారదర్శకంగా సర్వే నిర్వహించాలి

**జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి**

*గణపురం జనవరి 18 ప్రభాతవార్త*



పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సర్వే వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలనిజిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి అన్నారు శనివారం గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి, భూపాలపల్లి మండలం సుభాష్ కాలనిలో జరుగుతున్న రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. తనిఖీ లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చేస్తున్న ఈ సర్వేలో అర్హులైన ఏ ఒక్కరు మిస్ కావొద్దని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియను ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పలు సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ వివరాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనలో సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు . క్షేత్రస్థాయి విచారణ ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణకు సన్నద్ధం కావాలని అన్నారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో క్షేత్రస్థాయిలో విచారణ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులకు అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో జాబితాను చదివి వినిపించడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, గణపురం, భూపాలపల్లి తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ వైభవాన్ని కోల్పోయిన పరకాల

## వలస పోతున్న వ్యాపారులు

## కళ తప్పిన శోభ

## నాటి ఉద్యమ గడ్డ చతికల పడింది

(పరకాల ప్రభాత వార్త )

ఒకప్పుడు చుట్టుపక్కల గ్రామ జనులు అవసరాల రీత్యా పరకాలకే వచ్చేవారట. ఆ కాలంలో పరకాల (పర్రె కాల్వ ) కరీంనగర్ జిల్లాలో ఉండేది. నిజాం పాలనలో, రజాకార్ల దౌర్జన్యాలకు, దాష్టికాలకు బలైన ఈ ప్రాంత ప్రజలు భూమికోసం, భుక్తి కోసం, స్వేచ్ఛ ప్రాంతాల కోసం కొవ్వెత్తున ఎగిసిపడిన కాలమది. ఆ సమయంలో దేశానికి స్వాతంత్రం వచ్చినా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో కలవలేదు. పోలీస్ యాక్షన్




తర్వాత పరకాల ప్రాంతం ఓరుగల్లు జిల్లాలో కలిసింది. తొలుత పరకాల మున్సిపాలిటీ అయింది. తదనంతరం గ్రామపంచాయతీగా అవతరించింది. పరకాల చుట్టుపక్కల ప్రాంతాలతో కలిసి సబ్ డివిజన్ గా విలసిల్లింది. అలాంటిది జిల్లాల విభజనతో పరకాల బోసిపోయింది. ఒకప్పుడు వ్యవసాయ ఉత్పత్తులు పరకాల లోనే రైతులు విక్రయించేవారు. ప్రతి ఆదివారం అంగడి నిర్వహించేవారు. అలాంటిది నూతన జిల్లాల ఏర్పాటుతో తన ఉనికిని కోల్పోయింది. పరకాల లో నిరాటకంగా నడిచే వ్యాపారాలు ఒక్కొక్కటిగా ఖాళీ అవుతున్నాయి. ఇక్కడ బేరసారాలు లేక వ్యాపారులు వలస వెళ్లిపోతున్నారు. దరిమిల టూ లేట్ (అద్దెకు ఇవ్వబడును ) అనే బోర్డు తగిలిస్తున్నారు. పూర్వవైభవం సంతరించుకోవాలంటే పరకాలను అమరవీరుల జిల్లాగా చేయాల్సిన ఆవశ్యకత ఉన్నప్పటికీ బిఆర్ఎస్ పాలకులు చేయలేదు. జిల్లా కోసం ఎన్నో ఉద్యమాలు జరిగాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం దానిని తుంగలో తొక్కేసింది. పరకాలకు పూర్వ వైభవం వచ్చేలా చేయాల్సిన పాలకులకు ఎంతైనా ఉందని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు.

# స్థానిక సమరంపై నేతల దృష్టి

(పరకాల ప్రభాతవార్త )


రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిబ్రవరి లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని ప్రకటించడంతో స్థానిక ఎన్నికలపై వివిధ పార్టీల నేతలు దృష్టి సారించారు. ఇప్పటికే ఓటర్ల జాబితాతో పాటు ఓటర్ నమోదు పై కొందరు దృష్టి సారించి వారి అన్యాయులను ఓట్ల జాబితాలో పేర్లను నమోదు చేయించుకున్నారు. ఇటీవల భారతీయ జనతా పార్టీ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు నియామకం కూడా చేసుకుంది. భాజపా జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఇప్పటికే పార్టీ సంస్థాగత కమిటీలను కూడా నియమించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించారు. ఇటీవల పలువురు నాయకులతో స్థానిక ఎన్నికలపై చర్చ జరిపినట్లు సమాచారం. రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇప్పటికే నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. నియోజకవర్గ ఇంచార్జీ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి సైతం పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ బీజేపీ బీఆర్ఎస్ ప్రధాన పార్టీలు స్థానిక సమరంలో తమ అన్యాయూలను గెలిపించుకునేందుకు ఇప్పటి నుండే పావులు కదుపుతున్నారు. కొంతమంది నేతలు ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో తమ ప్రచారాన్ని గుట్టుచప్పుడుగా చేసుకుంటున్నారు. ఇంకా ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు కాకముందే ఎవరికి వారే రిజర్వేషన్లు తమకి ఈసారి రిజర్వేషన్లు అనుకూలంగా వస్తాయని ధీమాను వ్యక్తం చేస్తున్నారు

# ఎక్సైజ్ కాలనీలో వీధి కుక్కల స్వైర విహారం

## పెడచెవిన పెడుతున్న అధికార యంత్రాంగం

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ సుబేదారి 59వ డివిజన్లోని ఎక్సైజ్ కాలనీలో వీధి కుక్కలు స్వైర విహారము చేస్తున్నాయి మున్సిపాలిటీ సిబ్బందికి అధికార యంత్రాంగానికి సమాచారం అందించిన పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు శనివారం నుండి స్కూల్స్ తెలుసుకోవడం పిల్లల యొక్క తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు ఈ డివిజన్లో లక్ష్మీ గణపతి మరియు వెంకటేశ్వర స్వామి దేవాలయాలు ఉండటం వల్ల గుళ్లకు వచ్చే భక్తులు భయబ్రాంతులకు గురవుతున్నారని ఇప్పటికైనా ఈ వీధి కుక్కల బారి నుండి రక్షణ కల్పించాలని స్థానికులు అధికారులకు అభ్యర్థిస్తున్నారు



# గుడుంబా స్వాధీనం ముగ్గురి అరెస్టు

పరకాల జనవరి 18 (ప్రభాత వార్త )

పరకాల ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో ఎనఫోర్స్మెంట్ డీసీ, ఈ ఎస్ అంజన రావు, అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని ఆత్మకూర్ మండలం నీరుకుళ్ళ, పెంచికల పేట, కటాక్షపూర్ శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామాల్లో దాడులు నిర్వహించి నాటుసారా, మద్యం విక్రయాలు చేస్తున్న ఓదెల పద్మ, వంగేటి ంా జ లి ం గ ం , నేరేడుపల్లి, కడెం రాజయ్య అరెస్ట్ చేసి వారి నుంచి 16 లీటర్ల నాటుసారా, 15 క్వాటర్ బాటిళ్లు, 12 బీర్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... ఎవరైనా అక్రమంగా నాటు సారా అమ్మినా, కొనుగోలు చేసినా.. వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఎవరైనా ఎక్సైజ్ నేరాలలో పట్టుపడితే వారిని స్థానిక తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేస్తామన్నారు. తిరిగి అదే ఎక్సైజ్ నేరంలో వారు పట్టుబడితే వారికి 6 నెలల జైలు శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధించబడుతుందని సీఐ హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ ఐ జ్యోతి, సిబ్బంది రవీందర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీగా సర్వోత్తమ్ రెడ్డి గెలిపించుకుందాం

## బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్

పరకాల జనవరి 18 (ప్రభాత వార్త )

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో, విద్యారంగ అభివృద్ధిలో నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సి అభ్యర్థిపులి సర్వోత్తమ్ రెడ్డి గెలిపించుకుందామని బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అన్నారు. శని వారం పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం తొలిసారిగా పరకాలకు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని బిజెపి శ్రేణులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్ , బిజెపి నాయకులు మార్త బిక్షపతి, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, మరాఠీ నర్సింగ్, ముత్యాల దేవేందర్, ఆకుల శ్రీధర్, మేకల ప్రవీణ్, గాజుల రంజిత్ సంగ నరేష్, ప్ప సంగీత, కోడెల లింగమూర్తి, కానుగుల గోపీనాథ్ పాల్గొన్నారు.







# ఎన్టీఆర్ సేవలు మరువలేనివి

పరకాల జనవరి 18 (ప్రభాత వార్త )



మాజీ సీఎం నందమూరి తారక రామారావు ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని టీడీపీ నియోజకవర్గ బాధ్యుడు కందుకూరి నరేష్ అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలో ఎన్టీ రామారావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఎన్టీ రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీ రామారావు ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజల మనసుల్లో నిలిచాడని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశాడని, ప్రజల హృదయాలలో చెరగని ముద్రగా ఎన్టీ రామారావు నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి నల్ల రవి, ముక్కిరాల జనార్ధన్ రావు, వల్లల హరీష్, దండుగుల అశోక్,ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నారు

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి: వరంగల్ జిల్లా నెహ్రూ యువకేంద్ర డైరెక్టర్ మచ్చ రాజు

రాయపర్తి ప్రభాతవార్త జనవరి 18

ఈ రోజు రాయపర్తి మండలం తిరుమలయపల్లి గ్రామంలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడలు కబడ్డీ,వాలీ బాల్, బ్యాడ్మింటన్, పరుగు పందెం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ యువకేంద్రం డైరెక్టర్ శ్రీ మచ్చ రాజు గారు



మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వంనీకి ఎంతగానో దోహదపడతాయి అన్నారు అలాగే యువత సమాజంలో జరిగే చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలపై ద్యాస పెట్టి పుట్టిన ఊరికి పేరు తేవాలని వారు యువతను కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిమి రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ కుమారస్వామి,నెహ్రూ యువాకేంద్రం వాలెంటర్ నవీన్, క్రీడాకారులు, గ్రామస్తులు యాదగిరి,సాయి తదితరులు పాల్గొన్నారు

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మాజీ చీఫ్ విప్,

## బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

జనవరి 18, ప్రభాతవార్త బాలసముద్రం :

కలియుగ దైవం శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారు కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. శనివారం రోజున వైకుంఠ ద్వార దర్శనాన్ని పూర్తి చేసుకున్నారు.



## ములుగులో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా భారీ ర్యాలీ

**ములుగు, జనవరి 18, ప్రభాతవార్త :**

ములుగు ఎస్పీ డా,, శభరీష్ పి ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్స వలలో భాగంగా ఈరోజు ములుగు పట్టణంలో జాతీయ రహదారి 163 పై బండారుపల్లి క్రాస్ రోడ్ నుండి ఆర్టీవో కార్యాలయం ములుగు వరకు దాదాపు 200 ఫోర్ వీలర్ వాహనాలతో (ఆటో, టాటా మ్యాజిక్, ట్రాలీ ) ర్యాలీ నిర్వహించి ములుగు పట్టణ ప్రజలకు రోడ్ భద్రత పై అవగాహనా కల్పించడం జరిగింది, ర్యాలీ అనంతరం ఆర్టీవో కార్యాలయం ప్రాంగణం లో వాహనాదరులకు, లైసెన్స్, ఇన్సూరెన్సు, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, సీట్ బెల్ట్, రాంగ్ రూట్ వంటి తదితర రోడ్ భద్రతకు సంబంధించిన అంశాల పై అవి పాటించక పోవడం వలన వచ్చే



ఇబ్బందుల గురించి అవగాహనా కల్పించడం జరిగింది. ఇట్టి ర్యాలీని, డీస్పీ ములుగు రవీందర్ గారు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది, మరియు ములుగు సీఐ, శంకర్ గారు ములుగు ఎస్ఐ, వెంకటేశ్వరావు గారు మరియు రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ గారు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సీతక్క

**ములుగు, జనవరి 18, ప్రభాతవార్త :**

ములుగు బస్ స్టాండ్, ఏటూరు నాగారం బస్ డిపో,మంగపేట బస్ స్టాండ్ నిర్మాణానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి వర్యులు బట్టి విక్రమార్క గారికి రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారికి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులకు మోక్షం కలిగిందని ఏటూరు నాగారం బస్ డిపో కు 6.28 కోట్లు ములుగు బస్ స్టాండ్ నిర్మాణానికి 5.11 కోట్లు



మంగపేట బస్ స్టాండ్ నిర్మాణానికి 51 లక్షలు కేటాయింపు జరిగిందని మా యొక్క ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క గారికి మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారికి సహకరించిన ఇంచార్జ్ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి ప్రత్యేక ధన్య వాదాలు తెలుపుతూ త్వరలోనే పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి ఆర్టీసీ సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం అని మంత్రి వర్యులు సీతక్క గారు అన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్.

**దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు.**

**సినీ రాజకీయ రంగాలకు లో విశ్వవిఖ్యాతుడు.**

**టిడిపి జిల్లా నాయకుడు ఆర్ పి గణేష్.**



**గణపురం (భూపాలపల్లి), జనవరి 18, ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరుపేదలకు ఆహార భద్రత కల్పించి,పక్క ఆవాసం కల్పించడం లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేసిన పేదల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మహాను భావుడు ఎన్టీఆర్ అని టిడిపి జిల్లా నాయకులు రాజ్ పురోహిత్ గణేష్ పేర్కొన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్క రించుకొని ఘనపురం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభి షేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తెలుగుజాతికి, సంస్కృతికి భాషకు ఎనలేని సేవ లందించడని కొనియాడారు. అంతేకాక సినీ రంగంలో ప్రవేశించి పేద ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పం తో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపాడని అన్నారు. అదేవిధంగా ముఖ్యంగా యువతకు రాజకీయాలను నేర్పి ఆదర్శవంతమైన పరిపాలన అందించిన మహా నుభావుడు వ ఎన్టీఆర్ ఒక్కడేనని పేర్కొన్నారు. అలాగే తెలుగు జాతి గౌరవాన్ని పెంచేందుకు ఎంతో కృషి చేసి దేశంలో తెలుగు భాషకు వన్నె తెచ్చిన మహానుభావుడు అన్నారు. అంతేకాక పేదలకు ఒక్క రూపాయలకే కిలో బియ్యం, ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మించి అందించి పేదల జీవితాల్లో మెరుగులు నింపడం జరిగిందని కొనియాడారు. అలాంటి మహాను భావుడిని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఏనాడు మర్చిపోరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా సీనియర్ నాయకులు తిరిగిలేని బాబురావు, దండుగుల అశోక్, టిడిపి ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## కాల్వపెల్లి కామ్రేడ్‌కు,,, అడవి తల్లి వీడ్కోలు,,,!!

**తాడ్వాయిప్రభాతవార్త (18 జనవరి)**

భూమి కోసం భుక్తికోసం జల్ జంగల్ జమీన్ కోసం అడవిబాట పట్టిన కామ్రేడ్ దామోదర్ చత్తీష్ గడ్ బీజాపురం ఎన్ కౌంటర్ లో హతం అయ్యాడు. ఈఎదురుకాల్పుల్లో 19 మందిమావోయిస్టులు మృతిచెందారు. ఇందులో కొందరు అగ్రనేతలు ఉన్నట్లు అనుమానాలు వచ్చాయి. ఇందులో దామోదర్ బడేచొక్కారావు ఉన్నట్లు మావోయిస్టు పార్టీ లేఖను విడుదల చేసింది. దీంతో అనుమానాలు నిజమయ్యాయి. ఈవిషయం రాష్టంలోనె సంచలనమైంది. ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలం కాల్వపెల్లికి చెందిన బడేచొక్కారావు అలియాస్ దామోదర్ బీజాపురం ఎన్ కౌంటర్ లో మృతిచెందిన విషయం జిల్లాలో దావనంలా వ్యాపించింది. శనివారం రాత్రే మండలవ్యాప్తంగా తెలిసింది. దీంతో మండలంలో నమ్మలేకపోతున్నారు టీవీలలో చూసినవాళ్లకు తెలవడంతో చుట్టుప్పక్కల గ్రామాలకు తెల్సిపోయింది. కాల్వపెల్లిలో సమాచారం తెల్సినట్లు అనుకుంటున్నారు. దామోదర్ కోసం తల్లి బతు క!వ! కొడుకు దామోదర్ కోసం తల్లిబతుకవ్వ ఎదురు చూస్తుంది. 15 రోజుల కిందట ములుగు ఎస్పబరీష్ కాల్వపెల్లి సందర్శించారు. బడేదామోదర్ తల్లివద్దకు వెల్లారు. అడవిలో ఉండిసాదించేది ఏమిలేదు లొంగిపోతె ప్రభుత్వపథకాలను అందిస్తాము. నీద్వారసందేసం పంపించమని కోరారు. తల్లికూడ అదే మాట చెప్పింది,చావుకు దెగ్గరగా ఉన్నాను కడసారీ చూపైనచూడటానికి అడవిని వదిలి రానాయనా దామోదరా అనిచెప్పింది. అడవిలో ఉంటె ప్రాణాలు పోతాయని ఇంటికి రమ్మని ఆదుకుంటామని కోరారు. కన్నతల్లికికడసారి శవమై కనిపించె!! ప్రాణాలతో చిన్నకొడుకైన దామోదర్ నుకడసారి కనులతో చూద్దామని తల్లిబతుకవ్వ పిలిచింది. కానిశవమై కనిపిస్తాడని కళలో కూడఊహించలేదు. బీజాపురంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందిన విషయం తెలవగానే తల్లిప్రాణం తల్లడిల్లింది .కడసారీకూడా నోచుకోక పోతినని వృద్దురాలు విలవిల్లాడింది.

## కట్టిన ఏడాదికే,,,, కూలిన రోడ్డు!!

**పోయిన జాతర పనులు చాల ఇంతే నేమో,**

**కోట్లు వెచ్చించిన పనులు కాంట్రాక్టర్లు కొల్లగొట్టె**

**పర్సంటే జిల్లో పడి పనులను అధికారులు పట్టించుకోలె**

**ఈసారికూడ పనులు అంతేనేమో.**

**తాడ్వాయి ప్రభాతవార్త (18 జనవరి)** పోయిన మహాజాతరకు చేపట్టిన సి,సి రోడ్డు ఏడాదిలోపలె కూలిపోయింది. జాతరకు చేపట్టిన పనులు ఎంతనాణ్యతగా చేశారనే ఈపనులను చూస్తేనె తెలుస్తుంది. మేడారం లోని సమ్మక్క గుడువెనుక వైపున గత మహాజాతరకు లక్షలాది రూపాయలతో సి సి రోడ్డును వేశారు. శివరాంసాగర్ చెరువుపై ఎత్తున పార్కింగులో దిగిన వి ఐ పిలు ఈరోడ్డుద్వారా దర్సనానికి వస్తారు. వాళ్లసౌకర్యం కోసం నిర్మించారు. జాతర సమయంలోనె ఈరోడ్డు దోహద పడుతుంది. అనంతరం ఈరోడ్డు నిరుపయోగం గానెఉంటుంది. సమ్మక్కగుడివెనుక నుంచి డి ఆర్ డి వో ఎదురుగా దాక100 మీటర్లు నిర్మించారు. ఏడాదిలోపలె కూలి పోయిందంటె నాణ్యతగా పనులు చేయక పోవడమే కారణం అనేది తెలుస్తుంది. మేడారంలో కోట్లరూపాయలతో చేసిన పనులు కోల్లగొట్టినులు చేశారనె విమర్సలు వస్తున్నాయి. వి ఐ పి లు వెల్లెరోడ్లు ఈవిదంగా చేస్తె ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. జాతర సమయంలో వేలాది మందికి సౌకర్యం గా ఉంటుంనె ప్రభుత్వ లక్షం నెరవేర కుండానే కాంట్రాక్టర్లు అవినీతికి పాల్పడినారనె విమర్సలు వస్తున్నాయి. అధికారులు మాత్రం పర్సంటేజీలు మత్తులో పనులను పట్టించుకోలేదు. ఇప్పిటికైనా మినిజాతర పనులు నాణ్యతగా చేస్తారో లేకఅదేబాటలో పనులుచేసి కోట్లరూపాయలను కొల్లగొడుతారో చూడవలసిందే అంటున్నారు. సమ్మక్కపూజారులు ఉంటున్న ఇండ్లవెనుక రోడ్లనె ఈవిధంగా చేశారంటె దూరానచేసిన రోడ్లు ఇంకేవధంగా ఉన్నాయె అనెసందేహాలు వస్తున్నాయి.





## నేడు మారేడుగొండ చెరువు మరమ్మతు పనులు ప్రారంభించనున్న మంత్రి సీతక్క

**ములుగు, జనవరి 18, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట శివారులో గల మారేడు గుండా చెరువు మరమతు పనులను పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క ఆదివారం ప్రారంభించనున్నారు. గత ఏడదిన్నర కాలం క్రితం చెరువు అతి భారీ వర్షాల కారణంగా తెగిపోయి మూడు పంటలు సాగుకు నోచుకోకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మంత్రి సీతక్క కట్ట మరమ్మతుకు గాను రూపాయలు 2 కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేయక కాంట్రాక్టర్ దక్కించుకుని అగ్రిమెంట్ చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం చెరువు కట్ట మరమత్తు పనులను మంత్ర సీతక్క చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్

**ములుగు, జనవరి 18, ప్రభాతవార్త :**



1000 గొంతుకలు లక్ష డప్పుల ప్రోగ్రాం సందర్భం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటైన సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరుకాగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆయనను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాదిగల సమస్యల మీద ఏబిసిడి వర్గీకరణ పై చర్చించడం జరిగింది.

## ఏటీఎం సెంటర్ల వద్ద పోలీసుల రక్షణ చర్యలు

**ములుగు, జనవరి 18, ప్రభాతవార్త :** ములుగు ఎస్పీ డా,, శభారీష్ పి ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఇటీవల వివిధ రాష్ట్రాలలో జరిగిన బ్యాంకు మరియు ఎటిఎం సెంటర్ వద్ద జరిగిన దొంగతనలను దృష్టిలో ఉంచుకొని, ములుగు డిఎస్పి రవీందర్ గారి ఆధ్వర్యంలో ములుగు మండలం లోని అన్ని బ్యాంకు కార్యాలయలు మరియు ఎటిఎం సెంటర్ల వద్ద సెక్యూరిటీ, పరిశీలించి బ్యాంకు మేనేజర్స్, బ్యాంకు సిబ్బందికి మరియు ఎటిఎం సెక్యూరిటీ గార్డ్ లకు తీసుకోవాల్సిన జాగ్రతల గురించి వివరించి అనుమానితులు ఎవరైనా బ్యాంకు పరిసరాలలో కనిపించినట్లు అయితే వెంటనే 100డయల్ కి గాని సంబంధిత పోలీస్ స్టేషన్ కి గాని సమాచారం ఇవ్వాలని చెప్పడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ములుగు సీఐ శంకర్ గారు, మరియు ములుగు ఎస్సై వెంకటేశ్వరావు గారు పాల్గొనడం జరిగింది.



# ప్రజల ప్రభుత్వ ఆస్తులకు భద్రత కల్పించడమే పోలీస్‌శాఖ లక్ష్యం

**బ్యాంకర్లు భద్రతా చర్యలను పటిష్టపరుచుకోవాలి**
**సీసీ కెమెరాలు నిత్యం పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలి**
**ఏఎస్పీ శివ ఉపాధ్యా య**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** ప్రజల ప్రభుత్వ ఆస్తులకు భద్రత కల్పించడమే పోలీస్ శాఖ లక్ష్యయమని ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ అన్నారు మండల కేంద్రంలోని పలు బ్యాంకులను శనివారం ఏ ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన బ్యాంకర్లకు బ్యాంకుల భద్రతకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో ఖాతాదారుల తో లావా దేవీలు నిర్వహిస్తున్న వివిధ శాఖలక బ్యాంకు పరిసర చుట్టు ప్రాంతాలను . బ్యాంకు లాకర్లను వాటి పనితీరును ఆయా బ్యాంకుల మేనేజర్లు సిబ్బందిలతో కలిసి పరిశీలించారు. బ్యాంకుల భద్రత చర్యలపై మేనేజర్ అకౌంటెంట్ సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. ప్రతిరోజు బ్యాంకు మూసి వేసేముందు. లాకర్లు పనిచేస్తున్నాయా లేదా. పటిష్టంగా ఉన్నాయా లేదా. బ్యాంకు నగదు లావాదేవీలు ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల పర్యవేక్షణలో సరిచూసుకోవాలి. రుణగ్రస్తులు. తమ బ్యాంకుల్లో తనక పెట్టిన బంగారం నిల్వ లు పర్యవేక్షణ చేస్తూ సరిచూసుకోవాలన్నారు. ఏటీఎంలో వద్ద సీసీ కెమెరాలు అన్ని దిక్కుల ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బ్యాంకులలో సీసీ కెమెరాలు నిత్యం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని. తెలిపారు. అనునిత్యం అలర్ట్ గా ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ అనునిత్యం తమకు అందుబాటులో ఉండి భద్రత చర్యలను పర్యవేక్షిస్తుందని. బ్యాంకుల పరిధిలో ఏమైనా భద్రత సమస్యలు తలెత్తుతే పోలీసు శాఖ వారికి సమాచారం భద్రత చర్యలను కట్టుదిట్టం చేసుకోవాలని అన్నారు. నిత్యం ప్రజారక్షనే ద్వేయంగా. ప్రజల ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తూ. తమ ప్రాణాలు పణంగా పెట్టి భద్రత కల్పించడమే పోలీస్ శాఖ లక్ష్యయమన్నారు. అనుమానస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే . పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై తాజుద్దీన్. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క గడపకు చేర్చాలి

**...ప్రజా ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందించాలి**
**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ తో పాటు 14 కు 14 ఎంపీటీసీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలి.**
**జయరాం రెడ్డి.**



**మంగపేట జనవరి18, ప్రభాత వార్త** మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి శనివారం మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమిక్ష సమావేశంలో భాగంగా మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మండల కాంగ్రేస్ పార్టీ పిలుపు మేరకు మల్లూరు నుండి కమలాపురం గ్రామల లోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం కాంగ్రేస్ పార్టీని మరింతా ముందుకు తీసుకెళ్లి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలనీ ఒక్కో ఎంపీటీసీ టీసీ పరిధి లోని ఒక్కో క్లస్టర్ల వారిగా ఒక్కో క్లస్టర్ కు ఐదు నుండి ఏడు మంది వరకు ఇంచార్జి లను నియమించిన మంగపేట మండల కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు ముందుకు తీసుకువెళ్లాలి అందుకోసం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ కి సైనికుల్లా పని చేయాలనీ సూచించారు అదే విధంగా ప్రజా ప్రభుత్వం మహిళలకు రాష్ట్ర నలుమూలల ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించారు, 500 వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఒక్కో ఇంటికి 200 యూనిట్ల గృహ జ్యోతి పథకం, చదువుకునే యువత కు విద్య వికాసం పథకం అదేవిధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలం లో ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వలేదు మన ప్రజాప్రభుత్వం లో అర్హులు అయినా ప్రతి ఒక్క కుటుంబం కు రేషన్ కార్డు ను మంజూరు చేస్తూ ఫిబ్రవరి నుండి ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయనున్నాం అదేవిధంగా సన్న వడ్ల కు 500 రూపాయలు బోనస్ ను అందిస్తున్నాం ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను పల్లెల్లోకి ప్రతి ఊరు, వాడ వాడ గడప గడప కు తీసుకెళ్లి ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలి అదేవిధంగా ములుగు జిల్లా లో గడిచిన సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక మల్లంపల్లి ను నూతన మండలంగా ఏర్పాటుచేసి ఏటూరునాగారం ను రెవిన్యూ డివిజన్ గా చేసి ములుగు మండలాన్ని మున్సిపాలిటీగా చేసి ఏటూరునాగారం బస్సు డిపో ను ఏర్పాటు చేసి ములుగు అభివృద్ధి బాటలో ముందుగా ఉంది రాబోయే రోజుల్లో మరెన్నో అద్భుతాలు జరుగుతాయి కాంగ్రెస్ పార్టీ మరింత ముందుకు తీసుకోవడం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని అదే విధంగా రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతి ఒక్కరు నడుం బిగించి ఒక్క స్థానం కూడా ఇతర పార్టీలకు ఇవ్వకుండా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ముందుకు వెళ్లాలని సూచించి కాంగ్రెస్ పార్టీ ముందు ముందు మరింత బలోపేతం కోసం నాలుగు టీసీ పరిధిలో టీసీల ప్రకారం క్లస్టర్లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, మరియు నాయకులు, యూత్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు సీతక్క కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయులు నిర్మించిన కాంబో జ చెరువుపై నిర్లక్షం,,,?

***తాడ్వాయి ప్రభాతవార్త (18 జనవరి)***

కాకతీయ రాజులునిర్మించి కాంభోజ చెరువును అధికారులు గాలికి వదిలేశారనె ఆరోపనలు వస్తున్నాయి. ములుగుజిల్లాలోని మండలకేంద్రమైన తాడ్వాయి కి కూతవేటు దూరంలో ఉంది. రెండుగుట్టలను అను సంధానం చేసి కట్టను నిర్మించారు. చెరువుకు గల తూము, మత్తడి పాడైనీరంతా వృథాగపోతుందని రైతులు అంటున్నారు. కాలువలు మరమ్మత్తులు చేయకగాలికి వదిలివేశారు. వాగునీరంతా చెరువులోకి వచ్చినిండుతుంది. ఆనీరంతా పంటపోలాలకు పోవలసి ఉంది. కాని తూముద్వార వృథాగ పోవడంతో పొలాలకు పోవడంలేదు. పదేండ్లకాలంగా పంటలు పండక ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మండలంలోనె పెద్దచెరువుల్లో రెండావది. 800 ఎకరాలు సాగుభూములు ఉన్నాయి. చెరువునీరు. దివంగత నేత అప్పటి సి,ఎం వై,,,ఎస్ హయాంలో ఈచెరువు అభివృద్ధికి రూ 90 లక్షలను మంజూరిచేయగ పనులుచేసిన కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు అసంపూర్తిగా చేసిచేతులు దులిపెను. అధికారులు కూడపర్సంటేజిలు తీసుకుని పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. సాగునీరు అందక చాలాభూములు బీల్లుగ ఉంటున్నాయి కొద్దిపాటిగా మాత్రమె సాగవుతున్నాయి. మిర్చి, పత్తి, కూరగాయలు ఇంటివరకు ఉపయేగ పడేవిదంగా ఉన్నాయి. కాకతీయులు రైతులజీవనాధారం కోసంనిర్మించిన ఈకాంబోజ చెరువును మరమ్మత్తులు చేయకగాలికి శదిలివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. మండలకేంద్రం కూతవేటులో ఉన్నందున ఎం పి డీ గాని మండల స్పెషల్ ఆపీసర్ గాని, తహశీల్దార్ గాని చెరువును సందర్సించిన దాకలాలు లేవంటున్నారు. పంటలుపండక పోవడంతో నర్సింగాపురం లోని ఎన్నోకుటుంబాలు ఎన్నోఇబ్బందులు పడుతున్నారు. కూలీలకు పనులులేక ఆకలితో అలమటిస్తూ పనులకోసం వేరెగ్రామాలకు వలసలు పోతున్నారు. పాడిపంటలు లేక గ్రామం అబివృద్ధి కుంటుపడిందని గ్రామస్తులు బాధపడుతున్నారు. ప్రజాప్రతినిధులు గాని అధికారులు ఇటువైపున కన్నెత్తి చూడటం లేదంటున్నారు. జిల్లాకలెక్టర్ గాని మంత్రిసీతక్క దృష్టిపెట్టినట్లయితె చెరువు బాగుపడుతుందని రైతులు అంటున్నారు.



# ఏటూర్‌నాగారం వార్త

## మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ ను సందర్శించిన కలెక్టర్

***మంగపేట జనవరి18, ప్రభాత వార్త***



శనివారం మంగపేట మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ ని జిల్లా కలెక్టర్ దివాకర్ సందర్శించి వివరాలు వృత్తి స్వచ్ఛంద సంస్థ అధికారుల నుండి తెలుసుకున్నారు. అదే విధంగా నిర్మాణంలో గల మంగపేట బస్టాండ్ ని సందర్శించి బస్టాండ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అదేవిధంగా బస్టాండ్ ఆవరణ లో వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణలో డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని ఏఈ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల తాసిల్దార్ శ్రీ టి రవీందర్, ఎంపీడీవో బద్రు నాయక్, అగ్రికల్చర్ ఆఫీసర్ ఎన్.చేరాలు మరియు ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## మంగపేట లో రోడ్డు భద్రతా మాసోత్సవాలు

***మంగపేట జనవరి18, ప్రభాతవార్త.***

రోడ్డు భద్రత మాసోత్స వల సందర్భంగా ములుగు జిల్లా యువతీ, యువకులకు రోడ్డు భద్రత మీద అవగాహన కల్పంచడం కొరకు ములుగు జిల్లా ఎస్పి శ్రీ డాక్టర్ శబరీష్ పర్యవేక్షణలో 3కే రన్ నిర్వహించబడుతుంది కావున ఆసక్తి గల 18 సం.ల పైబడిన యువతీ, యువకులు వారి మండల పోలీస్ స్టేషన్ లో ఆధార్ కార్డతో వివరాలునమోదు చేసుకోగలరు. పోటీలో పాల్గొ నే అభ్యర్థులు అందరు మంగళవారం రోజున అనగా తేదీ:21.01.2025 ఉదయం 06 గం. 30 ని.లకు ములుగు పట్టణం లోని సాధన స్కూల్ ప్రక్కన ఓల్డ్ ల్లరీ ఆఫీస్ దగ్గరలో హాజరు కాగలరుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవనీయులైన రాష్ట్ర మంత్రి శ్రీమతి ధనసరి అనసుయ అక్క గారు హాజరవుతారు ఈ పోటీలలో పాల్గొ నే యువతీ,యువకులకు మొదటి బహుమతి: ఏడు వేల రూ, రెండవ బహుమతి: ఐదు వేల రూ., మూడవ బహుమతి: మూడు వేలు అందజేయబడును.

## వెంకటాపురం మండలంలో పురుగు మందు తాగి ఇద్దరు ఆత్మహత్యాయత్నం

**వెంకటాపురం అర్బన్: ప్రభాతవార్త:** వెంకటాపురం మండలంలో శనివారం వేరువేరు గ్రామాల్లో పలు కారణాలతో ఇద్దరూ పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం ప్రయత్నించారు మండల పరిధిలోని మహితాపురానికి చెందిన వాసం శరత్ అన్న యువకుడు పురుమందు తాగగా అతని హుటాహుటిగా 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు అలాగే వీరభద్రవరం గ్రామానికి చెందిన మడకం సతీష్ అనే వ్యక్తి పురుమందు తాగగా అతనిని కూడా హుటాహుటిగా 108 అంబులెన్స్ ద్వారా వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు ప్రాథమిక చికిత్స అనంతరం వారి పరిస్థితి విషమంగా ఉండటంతో డ్యూటీ మెడికల్ ఆఫీసర్ ఇద్దరిని అంబులెన్స్ ద్వారా హుటాహుటిగా మెరుగైన వైద్యం కోసం ఏటూరి నాగారం తరలించారు ఇట్టి విషయం గురించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది



## దళిత ఉద్యమ నేత చెప్యాల ప్రభాకర్ కు ఘన నివాళి...

ప్రభాత వా ర్త ఎల్క తుర్తి

మండలకేంద్రములో డా బి ఆర్ అంబేద్కర్ సర్కిల్లో దళిత ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ చెప్యాల ప్రభాకర్ తన చిన్న తనం నుండి దలితుల పట్ల సేవా దృక్పథం సేవా భావాలు కలిగివున్నారని అంబేద్కర్ ఆశయాలు సాధన కోసం బహుజన వాదాన్ని ప్రచారం చేస్తూ కండువా కప్పుకొని దళితులను ఏకదాటిపై నడిపిన ఉద్మామ నేతఅని ఆయన మృతి బాధాకరమని రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చెరాలు అన్నారు ఆయన ఉమ్మడి కరీంనగర్ జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులుగా పార్టీ నిర్మాణానికి అహర్నిశలు కృషిచేసి అనేకమంది కార్యకర్తలను నడిపినారని అన్నారు ప్రభాకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాతూరి వెంకన్న మాదిగ బిఎస్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర లక్ష్మణ్ తెలంగాణ విహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి మారుపాక రవీందర్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొక్క రాజు డి.ఎస్.పి జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు అంబాల ఆర్య రాజ్ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రేణుకుంట్ల సాంబయ్య న్యాయవాది గడ్డం సంజీవ్ మండల నాయకులు ఎర్ర ప్రకాష్ శనిగరపు రాజకుమార్ అంబాల సంతోష్ పాల్గొన్నారు



## అభ్యుదయ భావాలు కలిగిన నాయకున్ని కోల్పోయాం: మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

భీమదేవరపల్లి జనవరి 18 ప్రభాతవార్త:

ప్రజా ఉద్యమకారుడు అభ్యుదయ భావాలు కలిగిన నాయకున్ని ప్రాంతం కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర సీపీఐ నాయకులు చాడ వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రోజున ఇటీవల ప్రజా ఉద్యమకారుడు మలిదశ తెలంగాణ పోరాటయోధుడు, బీఎస్పీ నేత చెప్యాల ప్రభాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబాన్ని సిపిఐ చాడా వెంకట్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అభ్యుదయ భావాలతో పోరాడిన నాయకుడని ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపే మల్లేష్ నాయకురాలు గూడెం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## నర్సంపేట మున్సిపాలిటి పరిధి పెంపు

### -ఉత్తర్వులు జారిచేసిన రాష్ట్ర ప్రభుత్వం

నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటి పరిధిని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం జీవోలు జారి చేసింది. గత కొంత కాలం నుంచి నర్సంపేట పట్టణ పరిధి పెరుగుతుందని ఇందుకోసం చుట్టు పక్కల గల 9 గ్రామాలను పట్టణంలో విలీనం చేస్తూ ప్రతిపాధనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపగా అట్టి ప్రతిపాదనను ప్రభుత్వం సమర్థిస్తూ గెజిట్ను విడుదల చేసింది. దీంతో మండలంలోని మాదన్నపేట, నాగుర్లపల్లి, మహేశ్వరం, ముగ్ధుంపురం, రాజపల్లి, ముత్తోజిపేట, రాజుపేట, రాముసాయక్తండా, పర్శునాయక తండా గ్రామాలు నర్సంపేటలో విలీనం కానున్నాయి. నర్సంపేట పట్టణంలో ప్రస్తుతం 40వేల జనాభా ఉంది. పట్టణాన్ని 24 వార్డులుగా విభజించి మున్సిపాలిటిగా ఉంది. ప్రస్తుతం ఉన్న 9 గ్రామాలలో సుమారు 15వేల జనాభా ఉంటుందని అంచనాలో ఉండగా దీంతో పట్టణ జనాభ 60వేలు కానుంది. ప్రస్తుతం గ్రేట్-3 మున్సిపాలిటిగా ఉన్న నర్సంపేట గ్రేడ్-2కు అప్గ్రేడ్ అయ్యే అవకాశం ఉంది. ఇలా జరుగడం వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా అదనపు నిధులు వచ్చే అవకాశం ఉంటుంది. ఇదిలా ఉండగా తమ గ్రామాలను నర్సంపేట పట్టణంలో విలీనం చేయకూడదని ఇప్పటికే ఆందోళనలు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న 24 వార్డులతో పాటు మరికొన్ని వార్డులు పెరిగే అవకాశం ఉంటుంది. ఏదేమైనప్పటికి నర్సంపేట పట్టణ పరిధి పెరగడంతో అభివృద్ధి కూడా జరుగుతుందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.




## సఖి సెంటర్ సేవలపై మహిళలకు అవగాహన

ఖానాపురం, జనవరి 18, ప్రభాతవార్త

సఖి కేంద్రం అందిస్తున్న సేవలపై ఖానాపురం మండలంలోని మంగళవారిపేట గ్రామంలో గ్రామైఖ్య సంఘాల మహిళా సభ్యులతో, మహిళా శిశు, దివ్యాంగ, వయో వృద్ధుల శాఖల సెంటర్ వరంగల్ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సఖి కేంద్రం కేసు వర్కర్ తిరుమల, స్వప్న మాట్లాడుతూ మహిళలు శిశు దివ్యాంగుల వయోశృద్ధుల శాఖ, సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో సఖి సెంటర్ పని చేస్తుందని సఖి సెంటర్ ద్వారా మహిళలకు, పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహళల, బాలికల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్, పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక గృహ హింస, బాల్యవివాహాలు, పోస్కోచట్టం, సీనియర్ సిటిజన్స్ యాక్ట్, అతస్యవసర సమయాల్లో ఉపయోగించాల్సిన టోల్ఫ్రీ నెంబర్స్ 100, 181, 1098, 14567 వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ కరుణ, వీవోఏలు సరోజనా, మమత, గ్రామైక్య మహిళా సంఘాల సభ్యులు, ఏఎన్ఎం వినోద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## డప్పు కళాకారులకు టీషర్ట్స్ పంపిణి

చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త

మండలంలోని జల్లి గ్రామంలో డప్పు కళాకారులకు దాతలు శనివారం టీషర్ట్స్ను అందించారు. గ్రామానికి చెందిన సంగెం పెంటయ్య-ఐలమ్మల జ్ఞాపకార్థం వారి మనుమడు సంగెం గాంధీ డప్పు కళాకారులకు 12జతల గజ్జెలు, టీషర్ట్స్ అందించారు. కాగా తమకు బహూకరించిన దాతలకు డప్పు



కళాకారులు, ఎస్సీ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సంగెం రమేష్, ఓరుగంటి అశోక్, స్థానికులు నూనె చిన్న భాస్కర్, బోడ విజేందర్ తదితరులు ఉన్నారు.

## బి డబ్ల్యు ఎం సి కాశిబుగ్గ సర్కిల్ పరిధిలోని దుకాణాలు వేలం

వరంగల్ ప్రతినిధి ,ప్రభాతవార్త

వ్తరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని ఔత్సాహిక నిరుద్యోగులకు మరియు వ్యాపార వేత్తలకు మరియు మహా నగర పాలక సంస్థ లోని ప్రజలందరికి తెలియజేయునది ఏమనగా కాశిబుగ్గ సర్కిల్ పరిధిలోని దుకాణాలను బహిరంగ వేళము వేయుటకు నిర్ణయించటం జరిగినదని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే తెలిపారు. వరంగల్ పోచమ్మమైదాన్లోని షాపు నెం.1 నుండి 6 వరకు 6 షాపులు, కాశీబుగ్గ షాపు నెం. 7,8,9 లు, బొల్లికుంటలోని షాపు నెం.1,2,3,5 దుకాణాలకు,హెడ్ పోస్టాఫీస్ షాపు నెం. 10,11, 13, 14,హెడ్ పోస్టాఫీస్ షాపు నెం. 10,11,13,14,17 నుండి 24 షాపుల వరకు,చార్ బౌలి లోని 1 నుండి 4 షాపుల వరకు, ఎల్లంబాజార్ మార్కెట్ వేళము నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు.ఆసక్తి గల వారు తేది: 22012025 లోగా మీ యొక్క దరఖాస్తునుతో పాటు రూ. 25,000/ డి.డి మరియు రూ 2,00,000/ సాల్వేన్సీ సర్టిఫికెట్ తో సహా 2301 2025 తేదీన కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయంలో జరిగే బహిరంగ వేళంలో పాల్గొన వలసిందిగా కమిషనర్ కోరారు.

## ఫుట్ బాల్ పోటీలను ప్రారంభించిన వరంగల్ సిపి

వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త

మూడవ వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్



2025 క్రీడా పోటీల్లో భాగంగా రెండవ రోజు శనివారం కాజీపేటలోని సెయింట్ గాబ్రియేల్స్ పాఠశాల మైదానంలో సెంట్రల్ జోన్, ఆర్మడ్ పోలీస్ విభాగాల మధ్య నిర్వహిస్తున్న ఫుట్ బాల్ మ్యాచ్ ను సిపి అంబర్ కిశోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా సిపి ఆటగాళ్లను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. అనంతరం కాసేపు క్రీడాకారులతో కలిసి ఫుట్ బాల్ మ్యాచ్ ఆడారు.

## జాబ్కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 12వేలు ఇవ్వాలి

ఖానాపురం, జనవరి 18, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామిలో భాగంగా ఉపాధిహామి కూలీలందరికి 12వేల రూపాయలు వారి వ్యక్తిగత ఖాతాలో 12వేలు వేస్తామని ఇచ్చిన హామి మేరకు అందరికి ఇవ్వాలని లేని యెడల ఉపాధిహామి కూలీలతో కలిసి నిరసనలు వ్యక్తం చేస్తామని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్రావు అన్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ్నర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్ మాజీ ఎంపిపి ప్రకాష్రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇష్టం వచ్చిన హామీలు ఇచ్చారని అధికారంలోకి రాగానే హామీలను నెరవేర్చకుండా లేనిపోని కొర్రీలు పెడుతున్నారని అన్నారు. ఉపాధిహామి కూలీలకు కనీసం పనిదినాలు కూడా కనిపించని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ఉపాధిహామి జాబ్ కార్డు కలిగిని వారు 8వేల మంది ఉన్నారని అందిరికి 12వేలు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు వేలు వేస్తామని ప్రకటణ చేయడం ఏమిటని ప్రశ్నించారు. జాబ్కార్డు కలిగిన వారిని ఏ అర్హత ప్రకారం తీసేస్తున్నారని సమాదానం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజలు నిలదీయాలని అన్నారు. సన్నవడ్లకు బోనస్ అని చెప్పి 10 శాతం కూడా రైతుల ఖాతాల్లో జమకాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, సొసైటి డైరెక్టర్లు ఆబోతు అశోక్, బూషబోయిన రాజు, మాజీ సర్పంచ్లు ప్రవీణ్కుమార్, ఐలయ్య, నాయకులు మచ్చిక అశోక్, మౌలానా, బాలు, శ్రీనుతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

*జనవరి 18, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, మార్కెట్ కార్యదర్శి నిర్మల తదితరులు పాల్గొన్నారు.








## రేషన్ కార్డ్ సర్వే కు సమగ్ర సమాచారం సేకరించండి :: బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ

### 32 వ డివిజన్ లో క్షేత్ర స్థాయి లో సర్వే నిర్వహణ తీరు పరిశీలన....

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

రేషన్ కార్డ్ సర్వే నిర్వహణలో భాగం గా సమగ్ర సమాచారం సేకరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. శనివారం కమిషనర్ వరంగల్ పరిధి 32 వ డివిజన్ ఎస్ ఆర్ ఆర్ తోట లో కొనసాగుతున్న సర్వేను, దరఖాస్తు దారుల నుండి సేకరిస్తున్న సమాచార వివరాలను పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సర్వే నిర్వహణ తీరు గురించి సిబ్బంది శిక్షణ ను అందజేయడం జరిగిందని సూచించిన గైడ్లైన్స్ ప్రకారం లబ్ధిదారుల నుండి సమాచార సేకరణ చేయాలని తప్పుల తో కూడిన అసంబద్ధమైన సమాచారం నమోదు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏమైనా అనుమానాలు ఏర్పడితే వెంటనే సంబంధిత అధికారులను చరవాణి ద్వారా సంప్రదించి వాస్తవ సమాచారం నమోదు చేయాలని సిబ్బందికి రోజు వారీగా పూర్తి చేయాల్సి న లక్ష్యాలను ఇవ్వడం జరిగిందని, ఖచ్చితం గా అట్టి లక్ష్యాలను చేరుకోవాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారి శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గిరిబాబు లింగమూర్తి వార్డ్ ఆఫీసర్ అనిల్ పాల్గొన్నారు.



## స్మార్ట్ సిటీ పనులు గడువులోగా పూర్తి చేయండి:

### గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడేపనుల పురోగతిపై అధికారులతో సమీక్ష..

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

గ్రేటర్ వరంగల్ పరిధిలో స్మార్ట్ సిటీ పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులలో వేగం పెంచి నిర్దేశి తగడువులోగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ ఎండి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే




అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ అధికారులతో స్మార్ట్ సిటీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పథకం కింద 944.67 కోట్ల రూపాయలతో 108 అభివృద్ధి పనులను చేపట్టగా అందులో ఇప్పటికే 57 పనులు పూర్తయినాయని, మిగిలిన వివిధ పురోగ దశలలో కొనసాగుతున్న 51 పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చి వరకు పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ సమీక్షలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, స్మార్ట్ సిటీ పీఎంసి భాస్కర్ రెడ్డి, ఈ ఈలు మహేందర్, శ్రీనివాస్, శంతోష్ బాబు, డీఈ రవి కిరణ్, ఏఈ లు పాల్గొన్నారు.

## క్రీడలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ తో కలిసి క్రికెట్ పోటీలను ప్రారంభించిన మేయర్....

### బల్దియా కు చెందిన వివిధ విభాగాల జట్ల మధ్య ఉత్కంఠ గా కొనసాగుతున్న క్రికెట్ పోటీలు...

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ఆధ్వర్యంలో 2వ డివిజన్ లోగల రెడ్డి పురం లోని టీవీ ఎస్ఎస్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా కు చెందిన ఉద్యోగులు సిబ్బందికి నిర్వహించిన క్రికెట్ పోటీలను కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రం నుండి ఒలంపిక్స్ క్రీడల్లో దేశం తరఫున ప్రాతినిధ్యం వహించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకం గా క్రీడా పాలసీనీ రూపొంది ంచడానికి, ఇతర దేశాల్లో అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేయడానికి ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారనీ అన్నారు. బల్దియా తరఫున వివిధ క్రీడాంశాల్లో ఉఈ నెల 18 నుండి 24 వరకు పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని, క్రికెట్, చేస్, బ్యాడ్మింటన్ తో పాటు ఇతర ఇండోర్ పోటీలు నిర్వహిస్తున్నామని, కార్పొరేటర్ లు, మీడియా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు కూడా ఇట్టి పోటీల్లో పాల్గొంటారని, మహిళా కార్పొరేటర్ లకు ఇండోర్ గేమ్స్ పురుష కార్పొరేటర్ లకు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం తో పాటు ఒత్తిడిని జయించవచ్చునని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ మాట్లాడుతూ మేయర్ ఆదేశం మేరకు వివిధ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహిస్తున్నామని ఔట్ డోర్ గేమ్స్ తో పాటు ఇండోర్ గేమ్స్ ను నిర్వహిస్తున్న మని బల్దియా ఉద్యోగులు సిబ్బంది తో పాటు కార్పొరేటర్లు కూడా ఇందులో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కమిషనర్ అన్నారు. ఈ సందర్భం గా మేయర్ కమిషనర్ లు బ్యాటింగ్ బౌలింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. తొలి మ్యాచ్ లో శానిటరీ విభాగం అర్బన్ మలేరియా జట్లు పోటీపడగా శానిటరీ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, పిఆర్ఓ ఆయూబ్ అలీ, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, బయాలజిస్ట్ మాధవరెడ్డి ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హార్టికల్చర్ అధికారులు రమేష్ లక్ష్మారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతుల పండుగ సంక్రాంతి రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు: ఏనుగుల రాకేష్ రెడ్డి

*భీమదేవరపల్లి జనవరి 18 ప్రభాతవార్త:*

తెలుగు ప్రజల సంక్రాంతి పండుగ రైతులదే అని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. శనివారం రోజున మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మాజీ జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ వీరభద్రుడికి మొక్కలు చెల్లించుకుని ప్రత్యేక పూజలు జరిపి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆధ్యాత్మికత శోభ నెలకొందని ఉత్తర భారత దేశంలో ప్రోత్స హిందువులు త్రివేణి సంగమం లో కుంభమేళా పవిత్ర సానాలు చేస్తుంటే రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు పంట చేతికొచ్చిన రైతులు సంక్రాంతి సంబరాలు జరుపుకుంటారని తమ మొక్కులు పండించిన పంటతో సమర్పించుకుంటారని అన్నారు. రాష్ట్ర రైతంగం ఏడాది పాటు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని వీరభద్రుని కోరుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగర వి మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ సంఘ సంపత్ ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం, దార్నా శ్రీనివాస్, ఎర్రోజు వినయ్ గుడి కందుల రాజు జక్కుల రాజు గుడి కందుల పూర్ణచందర్, ఏదలాపురం సంపత్, ఏదలాపురం మొగిలి జట్టు రాజేందర్ పవన్ కళ్యాణ్ పిన్నింటి విజయ్ లక్ష్మణ్ సాయి తేజ పురుషోత్తం పవన్ గౌడ్ శ్రీనాథ్ తదితర టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## హాజరత్ మాషుఖ్ రబ్బానీ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

### ఈ నెల 22 నుండి 24 వరకు ఉర్సు దర్గా ఉత్సవాలు....

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

హాజరత్ మాషుఖ్ రబ్బానీ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బల్దియా పరిధి 40వ డివిజన్ కరీమాబాద్ ఉర్సు దర్గా ప్రాంతములో ఈ నెల 22 నుండి 24 వరకు జరుగనున్న ఉత్సవాలకు చేయాల్సి న ఏర్పాట్లపై శనివారం కమిషనర్ వివిధ విభాగాల అధికారులు దర్గా ప్రాంతం లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉత్సవాల నేపథ్యం లో దర్గా ఆవరణ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూడాలని,గ్యాంగ్ వర్క్ ల ద్వారా క్లీనింగ్ ప్రక్రియ చేపట్టాలని,విస్తృతం గా లైటింగ్ ఏర్పాటు చేయాలని ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు జరగాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి సి కృష్ణారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు శ్రీనివాస్ మహేందర్, పీఠాధిపతులు నవీద్ బాబా,ఉబేద్ బాబా తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలుచేయాలి

## - అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*రఘునాథపల్లి, జనవరి 18 ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. శనివారం జిల్లాలోని రఘునాథపల్లి మండల పరిధిలో జరుగుతోన్న కొత్త ఆహార భద్రత కార్డుల(రేషన్ కార్డులు) సర్వేతీరును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కుటుంబాల ఆదాయం, ఆస్తులు, పొలాల వంటి తదితర సమగ్ర వివరాలను సేకరించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ అర్హులకు పకడ్బందీగా పథకాలను అమలు చేయాలని, నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆయాపథకాల అర్హులఎంపిక ప్రక్రియలో వేగంపెంచి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అనంతరం అదే మండలంలోని ఖిలాషాపూర్‌లోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని, అశ్వరావుపల్లి గ్రామ పంచాయతీలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కింద గుర్తించిన పనుల పురోగతిలో భాగంగా మిగిలిన పునరుద్ధరణ పనులను వేగవంతంచేసి, సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే ఇంకా ఏమైనా మరమ్మతుల పనులు ఉంటే ఆయాపనులను వెంటనే గుర్తించి, ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట ఈఈ పీఆర్ శ్రీనివాస రావు, డీఎస్సీడీఓ విక్రమ్, మండలప్రత్యేక అధికారి జితేందర్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ మోసిన్ ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుజాతి ఆరాధ్యదైవం ఎన్‌టీ రామారావు

*రఘునాథపల్లి, జనవరి 18 ప్రభాతవార్త :*

తెలుగుజాతి ఆరాధ్యదైవం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని తెలుగుదేశంపార్టీ మండలఅధ్యక్షులు బొక్క చంద్రబాబు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా రఘునాథ్ పల్లి మండలకేంద్రంలో మండలపార్టీ అధ్యక్షులు బొక్క (చంద్రబాబు) రామచంద్రయ్య ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి, 9నెలల వ్యవధిలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే నినాదంతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరిగింది. కూడు, గూడు, నీడ అనే నినాదంతో పటేల్ పట్వారి వ్యవస్థను కూకటివేళ్లతో పీకేసి ప్రజాస్వామ్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చిన మహనీయుడు స్వర్గీయ ఎన్‌టిఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ సమాజంలో అనేక రుగ్మతలను రూపుమాపి స్త్రీలకు ఆర్థిక, సామాజిక స్వేచ్ఛను కల్పించిన గొప్పవ్యక్తి అన్నారు. ఈనాటితరం యువకులు నాడు ఎన్టీఆర్ చేసిన సంస్కరణలను గుర్తుచేసుకొని రాబోయే రోజులలో తెలుగుదేశంపార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి ప్రజలు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎడ్లమల్లేశం, మహమ్మద్ జాంగిర్, ఉమ్మ గొని నరసయ్య, కొంగరి నర్సింగరావు, కేతావత్ ఈర్యానాయక్, మధుసూదన్, యాదగిరి, బుచ్చన్న, దశరథ, చంద్రమౌతోపాటు తెలుగుదేశం పార్టీకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు

## - మండల ఆరోగ్య అధికారి డా. శ్రీనివాస్

*బచ్చన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పలుగ్రామాల గర్భిణీ మహిళలకు శనివారం నార్మల్ ప్రసవాలు జరిగాయి. ఈసందర్భంగా మండల ఆరోగ్యఅధికారి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో 24గంటలు ఒక డాక్టర్ ఒక స్టాఫ్‌నర్స్‌లను అందుబాటులో ఉంచామని, గర్భిణీలకు 80శాతం ఆపరేషన్ లేకుండా నార్మల్ కాన్పులు జరుగుతున్నాయన్నారు. ఆరోగ్యకేంద్రంలో వందశాతం ప్రగతి ఉందని, ఆస్పత్రి నుండి ల్యాబ్ టెస్టులు రోజువారీగా 40 నుండి 50 మంది మేరకు ల్యాబ్ టెస్టులు చేయడం జరుగుతుందన్నారు. మండల ఆరోగ్యకేంద్రంతో పాటుగా గ్రామీణ ప్రజలకు సరిపడ మందులు సరఫరా చేయడం జరుగుతుందని, మందులను ఏ గ్రామానికి ఎంత పంపించామనేది ఎప్పటి కప్పుడు ఆన్లైన్ చేయడం జరుగుతుందన్నారు. రికార్డులు నిర్వహణలోను, ఆరోగ్య మహిళా, వైద్యసేవల అంశాలపై ఆరోగ్యసిబ్బంది ప్రత్యేక నిబంధనలు పాటించడం జరుగుతుందన్నారు. 108సేవలు 24గంటలపాటు అందుబాటులో ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సృజన, ప్రసన్న, ఆదిలక్ష్మీ, అరుణ కుమారి, దీప్తి, ఫార్మాసిస్ట్ బొడ్డు శ్రీనివాస్, వైద్యసిబ్బంది పలు వురు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగా బృంగిశివకుమార్

*తరిగొప్పుల, జనవరి 18 ప్రభాతవార్త :*

డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, తరిగొప్పుల మండలఅధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ అధ్యక్షతన తరిగొప్పుల మండలకేంద్రానికి చెందినటువంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బృంగి శివకుమార్‌ను జనగామ జిల్లాకాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా నియమిస్తూ, నియామకపత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా బృంగి శివకుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకముతో నాకు బాధ్యతలు అప్పజెప్పినటువంటి జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, తరిగొప్పుల మండలఅధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, అదే విధంగా రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నా వంతుగా కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల గ్రామశాఖ అధ్యక్షుడు పండుగ కనకయ్య, అర్జుల అరుణ్ రెడ్డి, మంద చంద్రయ్య, ఎర్రవెల్లి పోచయ్య, కలువ రాజు, సిరిగిరి దాసు, అర్జుల పోసిరెడ్డి, పింగిలి ఇంద్రారెడ్డి, నవీన్ కుమార్, సీనియర్ నాయకులు దామర లూక, పల్చని రమేష్, అంకం సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ఈనెల 20న ప్రజావాణి కార్యక్రమం రద్దు

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఈనెల 20న సోమవారం జరిగే ప్రజవాణి రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకి సంబందించి (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) జరుగుతున్న సర్వే నేపథ్యంలో జిల్లాలోని అధికారులందరూ క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున ఈనెల 20న సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రకటనలో పేర్కొన్నారు. కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి 20వ తేదిన సోమవారం రోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయానికి వినతులతో రావొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



# మోడల్‌హౌస్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

*బచ్చన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలకేంద్రంలోని కాంప్లెక్స్ వద్ద ఇందిరమ్మఇల్లు



మోడల్‌హౌస్ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సంబదింత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకఅధికారి రామారావు నాయక్, ఎంపీడీవో మల్లికార్జున్, కాంగ్రెస్, బీఆర్ఎస్, పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తకు ఆర్థికసాయం

*బచ్చన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త :*

ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన తమ్మడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పయ్యావుల రాజును శనివారం బాల్‌రెడ్డితోపాటు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, నల్లనాగుల శ్వేత వెంకటచారి, తమ్మడపల్లి మాజీ ఉపసర్పంచ్ మట్టి బాలరాజు కలిసి కాంగ్రెస్ పార్టీ తరఫున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తమ్మడపల్లి గ్రామశాఖ శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, నాయకులు రాజి రెడ్డి, కాశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గొలకొండ రాజయ్య, సానిక రాజయ్య, మహిళా అధ్యక్షురాలు పిల్లి సువర్ణ, కాంసాని మధు, రంగు అశోక్, కుడుదుల సిద్దయ్య, దొమ్మట సిద్దులు, జెర్రిపోతుల మధు, మానుల్పాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## బ్లాక్మెయిల్ రాజకీయాలు చేయడం సరికాదు

### బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి

నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త

బ్లాక్మెయిల్ రాజకీయాలు చేసే కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో నర్సంపేట పట్టణంలో అధికార పార్టీకి చెందిన చోట మోటా నాయకులు వ్యాపార వాణిజ్య, సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అధికారులను అదుపులో పెట్టుకొని ఫిర్యాదులు చేస్తూ సెటిల్మెంట్లకు పాల్పడుతున్న వారు బీఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదన్నారు. పట్టణంలోని మదన్నపేట రోడ్డు మల్లంపల్లిరోడ్డు ప్రాంతమంతా 111 సర్వే నెంబర్‌లో సుమారు 2800 వందల ఎకరాల విస్తీర్ణంలో గత 40 సంవత్సరాల కాలం నుండి ప్రజలు ఇండ్లు నిర్మాణం చేసుకొని వాణిజ్య వ్యాపారాలు చేసుకుంటున్నారు. వీరికి రక్షణ కల్పించేది పోయి కంచె చేను మేసిన విధంగా ఇటీవల కాలంలో ఏకపక్షంగా ఒక చిరు వ్యాపారి ఇంటిపైన వ్యాపార సంస్థల పైన ఫిర్యాదులు చేసి బ్లాక్‌మేయిల్‌కు పాల్పడుతున్నారని అన్నారు. అధికార పార్టీ నాయకునిగా చలామణి అవుతున్న ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకుడే 2024-25వ సంవత్సరంలో మల్లంపల్లి రోడ్డుకు ఏజెన్సీ ప్రాంతమైన రాజుపేట శివారులో 117/1/15బీలో రెండెకరాల స్థలాన్ని కొనుగోలు చేసి అక్రమంగా వెంచర్ చేసి అమ్మకాలు చేస్తున్నాడు. కదా మరి ఆయనకు ప్రభుత్వ నిబంధనలు వర్తించవా అని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో నెక్కొండ రోడ్డులో అన్ని అనుమతులు తీసుకొని వెంచర్ చేసి ఫ్లాట్లు క్రయవిక్రయాలు జరిగి సంవత్సరాలు గడిచిన తర్వాత అధికారంలోకి రాగానే అధికారులను బెదిరించి వెంచర్ లోపలికి పోకుండా దారి మూత వేసి ట్రెంచ్ తీపీయటంలో ఆంతర్యం ఎమిటని ప్రశ్నించారు. మున్సిపల్ పాలకవర్గ పదవి కాలం కొద్ది రోజుల్లో ముగుస్తుందని తెలిసి పట్టణంలో కొత్తగా నిర్మాణం చేపడుతున్న ఇండ్ల యాజమాన్యాల దగ్గరకు వెళ్లి మున్సిపల్ పర్మిషన్ లేవని, గతంలో ఏర్పాటైన వెంచర్ల దగ్గరికి వెళ్లి పర్మిషన్లు లేవని బెదిరింపులకు గురి చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్న ఘటనలు నర్సంపేట పట్టణంలో అనేకం ఉన్నాయని ఆరోపణలు చేశారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి వెంకటనారాయణ, బీఆర్ఎస్ డివిజన్ నాయకులు డా.లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, ప్రధాన కార్యదర్శి వెన్నుముద్దుల శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ యువజన పట్టణ అధ్యక్షుడు రాయిడి దుశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



## రైతులకు ఎకరాకు రూ.17500 రైతు భరోసా చెల్లించాలి

నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త

రైతులకు ఎకరాకు రూ.17500 బాకీ ఉన్న రైతు భరోసా డబ్బులు వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతు భరోసా ఎకరాకు రూ.15వేలు ఇస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు ఎకరాకు రూ.12వేలు ఇస్తాం అని ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా ఎకరాకు రూ.17500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ మోతె జైపాల్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మంచిక నర్సయ్య, కోమల్ల గోపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, మోటూరి రవి, కట్ల సుదర్శన్‌రెడ్డి, కొడారి రవి, బండారి రమేష్, అల్లి రవి, మంచిక రాజు, కందుల రాజిరెడ్డి, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, భూక్య వీరన్న, (మాజీ ఎంపిటిసి) వల్లల కర్ణాకర్, బీరం మాధవరెడ్డి, పెండ్యాల మునీందర్, భూక్య వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## లెనిన్ వర్ధంతి సభను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త

మార్క్సిస్టు మహోపాధ్యాయుడు స్వర్గీయ లెనిన్ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కమిటి కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. ఈ మేరకు సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ శత వర్ధంతి మహాసభ ఈ నెల 21న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఇందుకు సంబందించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను చెన్నారావుపేట మండల కేంద్రంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెనిన్ చూపిన మార్గం ఎంతో మందికి ఆదర్శనీయమన్నారు. పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాడన్నారు. బాల్యం నుండే ఉద్యమ బాటను ఎంచుకొని ప్రపంచ ఎన్నో పోరాటాలు చేశాడన్నారు. ఆయన యొక్క ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలన్నారు. ఇందుకోసం చేపట్టిన శత వర్ధంతి మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కత్తుల కొమురయ్య, బానోతు జవహార్‌లాల్‌నాయక్, సింగరబోయిన కట్టయ్య, ఎర్ర మధుసూదన్, రాజేందర్, మనోహరచారి, తదితరులు పాల్గొన్నారు.



## చెన్నకేశవస్వామి జాతర హుండి లెక్కింపు

చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి జాతర హుండి లెక్కింపు కార్యక్రమం శనివారం చేపట్టారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో మూడు రోజుల పాటు జాతర కొనసాగింది. ప్రతి యేటా మాదిరిగానే గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు, ఆలయ నిర్వాహకులు హుండి లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. కాగా హుండిలో ఈ సారి భక్తుల కానుకలు రూ.1,22,483 వచ్చాయని అలాగే దుకాణాల వేలానికి రూ.83400 కలిపి మొత్తం 2,05,883 ఆదాయం లభించిందన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది హుండి ఆదాయం స్వల్పంగా తగ్గిందని వారు పేర్కొన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ మల్లం సాగర్, చిందం కుమార్, చీకటి వెంకన్న, చీకటి పెద్ద రాజు, కుక్కల అశోక్, చీకటి చిన్న రాజు, నాంపల్లి శ్రీనివాస్, కాగితోజు శ్రీనివాస్, మల్లం వేణు, ఇస్లావత్ ప్రసాద్, జంగిలి శ్రీకాంత్, అనుముల అశోక్, సాంబయ్య, తదితరులు ఉన్నారు.



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

## సర్వేను పకడ్బందీగా తేవాలి

### -అడీషనల్ కలెక్టర్

దుగ్గొండి, జనవరి 18, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు



అర్హులైన లబ్ధిదారులకు అందేలా సర్వే పారదర్శకంగా నిర్వహించాలని అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మండలంలోని పోనకల్ గ్రామంలో శనివారం సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా చేయాలన్నారు. పూర్తి స్థాయిలో పరిశీలించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఇంజనీరింగ్ రాజు, పంచాయతీ కార్యదర్శి కవిత, ఏఈవో విజయ్‌కుమార్, రికార్డు అసిస్టెంట్ సారంగం, ఈసీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త

నిత్యం జరుగుతున్నటువంటి రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజేష్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలపై ముగ్ధుంపురంలోని స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు అతివేగం మధ్యం సేవించడం వల్లనే జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలకు గురై విలువైన జీవితాన్ని కోల్పోవద్దన్నారు. ప్రమాదంలో ఒక్కరు కాకుండా వారి కుటుంబాలన్నా చిన్నాబిన్నం అవుతున్నాయన్నారు. తమవంతు బాధ్యతగా విద్యార్థులకు యువకులు రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించేందుకు సహకరించాలన్నారు. ముఖ్యంగా పాదాచారులు రోడ్డు దాటేటప్పుడు వాహనదారులు హెల్మెట్ ధరించడం అతివేగం ఫోన్‌మాట్లాడుతూ డ్రైవంగ్ చేయడం వంటి అనేక అంశాలపైన వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఓఎస్‌డి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వి.జానకి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్ డా.హమీద్‌పాషా, ఫిజికల్ డైరెక్టర్ వెంగల్‌రావుతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# చిందులకు ఇళ్ళు మంజూరు చెయ్యాలి

## ఎమ్మెల్యే గండ్రకు చిందు రాజ్యాధికార సమాఖ్య ఆధ్వర్యంలో వినతి

*రేగొండ,జనవరి 18 ప్రభాతవార్త :*



మండలంలోని చెన్నాపూర్ అమరావతి కాలనీకి చెందిన 20 చిందు కుటుంబాలకు ప్రత్యేక చొరవతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని చిందు రాజ్యాధికార సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గడ్డం శరత్ అన్నారు. తెలంగాణ చిందు విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు గడ్డం ప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగాజరైన గడ్డం శరత్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అమరావతి కాలనికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి విడతలో తమకు ప్రాధాన్యత ఇచ్చి ఇళ్ళులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండా ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిందు రాజ్యాధికార సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం పశుపతి, సీపీయుఎస్ఐ భూపాలపల్లి కార్యదర్శి వావిలాల లక్ష్మణ్ కళాకారులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో జరిగిన మందకృష్ణ సభకు తరిలిన మాదిగలు

*రేగొండ,జనవరి 18 ప్రభాతవార్త :*



భూపాలపల్లి లో శనివారం వేయి గొంతులో లక్ష డప్పుల విజయవంతం చేసే కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పాల్గొని దిశ నిర్దేశం చేసిన కార్యక్రమానికి నూతన గోరి కొత్తపల్లి మండల కేంద్రం నుంచి మాదిగ సంఘం నాయకులు, కలబృందం సభ్యులు, ఆటో కార్మికులు, యువ రైతులు నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశానికి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బట్టు శ్రీను మాదిగ ఆధ్వర్యంలో ముందుగా సమావేశమై తిరుమలగిరి శివారులోని బుగులోని జాతర , మినీ మేడారం సమ్మక్క సారలమ్మ వద్ద ఏబిసిడి వర్గీకరణ సఫలం అయ్యేలా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బట్టు శీను మాదిగ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ జరుగుతేనే మాదిగల కులాలు బాగుపడతారని అన్నారు. మొదటి నుండి ఉద్యమించిన మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాదులో ఆధ్వర్యంలో చేపడుతున్న వేయి గొంతుల లక్ష డప్పుల సభతో మాదిగ కులాల ఆవేదనను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సఫలమయ్యేలా తోడ్పాటు అందించాలని వారు సందర్భంగా కోరారు. భూపాలపల్లి లో తలపెట్టిన భారీ బహిరంగ సన్నహసభకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బట్టు శ్రీను మాదిగ తో పాటు ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఈర్ల రాంబాబు మాదిగ, గ్రామ కమిటీ అధ్యక్షులు జూపాక అశోక్ మాదిగ, బొమ్మ కంటి అజయ్ మాదిగ ,గజ్జి మొగిలి మాదిగ, డప్పు కళాకారులు ఈర్ల రమేష్ మాదిగ, బొమ్మ కంటి శీను మాదిగ, సోమిటి రవి మాదిగ, బొమ్మ కంటి శీను మాదిగ, నవీన్ మాదిగ, ఓరుగంటి శ్రీకాంత్ మాదిగ, విజేందర్ మాదిగ ,బొమ్మ కంటి శ్రీకాంత్ మాదిగ తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు యువకులు ఆటో కార్మికులు రైతు నాయకులు తదితరులు భారీ ఎత్తున శ్రీను మాదిగ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.



# చిట్యాలలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

*చిట్యాల, జనవరి 18 ప్రభాతవార్త :*

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను టిడిపి మండల నాయకుడు కొత్తూరి జయపాల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల అడ్ హక్ కమిటీ అధ్యక్షుడు కోడెల భద్రయ్య హాజరై మాట్లాడారు స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు తెచ్చిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని నిరుపేదలకు అందించి, ఆదుకున్న గొప్ప నాయకుడని అన్నారు మహిళలకు ఆస్తి హక్కులు కల్పించారని గుర్తు చేశారు . ఎన్టీఆర్కు భారత్ రత్న అవార్డు ఇచ్చి చిత్తశుద్ధిని చాటుకోవాలని పేర్కొన్నారు. అనంతరం , స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు దూడపాక సాంబయ్య, గుమ్మడి శంకర్, సామల సాంబయ్య, సూత్రపు వంశీ, కుర్ర సుబ్బారావు, మల్లయ్య, మోదుగుల రామారావు, పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన మిర్చి విత్తనాలను ఎంచుకోవాలి

## రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు

*చిట్యాల, జనవరి 18 ప్రభాతవార్త :*



వాతావరణానికి అనుకూలంగా ఉండే, వైరస్, తెగులను తట్టుకునే నాణ్యమైన మిర్చి విత్తనాలను రైతులు ఎంచుకోవాలని రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నా గుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని జూకల్ గ్రామ రైతు గుర్రం మహేందర్ విమల్ సీడ్స్ వారి అది త్రీ 2277 అనే మిర్చి విత్తనాలను పరకాల లోని పరమేశ్వర ఆగ్రోస్ ఏజెన్సీ ద్వారా విక్రయించి సాగు చేశారు. పంట అన్ని రకాల వైరస్ లను తట్టుకొని విరివిగా కాసినట్లు చెప్పారు. ఈ మేరకు శనివారం కంపెనీ వాళ్ళు ఏర్పాటుచేసిన క్షేత్ర ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన రైతులతో మాట్లాడి అభిప్రాయాలను సేకరించారు. సీడ్స్ మేనేజర్ అన్ని రెడ్డి రాజు, పరమేశ్వర ఆగ్రో ఏజెన్సీస్ దేవ సతీష్, డిస్ట్రిబ్యూటర్లు దేవ సందీప్, విమల్ సీడ్స్ ఎండిఓ లు కోడారి రాజు, నాగుర్ల విక్రం రైతులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఒత్తిడి ని జయించవచ్చు

## యోగా గురువు రఘుపతి

*చిట్యాల, జనవరి 18 ప్రభాతవార్త :*

యోగతో శరీర శ్రమ తో పాటు మానసిక ఒత్తిడి జయించవచ్చునని ప్రముఖ యోగా గురువు రఘుపతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీదేవి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యుగంధర్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ గురువు మాట్లాడుతూ యోగ అంటే శరీర, మనసు, భావోద్వేకం ,శక్తి స్థాయిలను అభివృద్ధి చేసే వ్యాయామ సాధన అని తెలిపారు. యోగ సాధనలో శారీరక ఆసనాలు, శ్వాస పద్ధతులు, ధ్యానం వంటివి ఉంటాయని , సాధన చేయడం వల్ల శరీర బలం పెరుగుతుందని, నొప్పులు తగ్గి, మానసిక ఒత్తిడి మటుమాయం అవుతుందని చెప్పారు. ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ యోగ సాధన నిత్యం ఆచరించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




జయశంకర్ వార్త



# మంద ప్రభాకర్ పరామర్శ

*టేకుమట్ల జనవరి 18 ప్రభాతవార్త*



టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ నెంబరు సంగి రవి తండ్రి సంగీ రత్నం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా. శనివారం బహుజన సమాజ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ దుబ్యాల గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పూలమాలవేసి అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. సింగి రవి కుటుంబ సభ్యులకు బహుజన సమాజ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటాదని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ దుడపాక సుమన్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సంగీవర్మ, ప్రశాంత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలను ద్వసం చేయడం అవివేకం

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్

*చిట్యాల, జనవరి 18 ప్రభాతవార్త :*



మండలంలోని కైలాపూర్ గ్రామ శివారులో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని ఆకతాయిలు ధ్వంసం చేయడం అవివేకమని మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ అన్నారు. ఈ మేరకు శనివారం బాధ్యులను గుర్తించి, చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. పది ఏళ్ల బి ఆర్ ఎస్ పార్టీ అయాంలో పార్టీ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడలేదని గుర్తు చేశారు. ఈ సంఘటన సిగ్గుచేటని మండిపడ్డారు. శుభాకాంక్షలు తెలియజేసే ఫ్లెక్సీలను తుంచి వేయడం వారి అవివేకానికి నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. ఆకతాయిలను గుర్తించి, చర్యలు తీసుకోవాలని అన్నారు. లేదంటే దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శిలు ఏరుకొండ రాజేందర్, రవీందర్ రావు, మాజీ మార్కెట్ డైరెక్టర్లు దామెర రాజు, చిలుముల రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవోను కలిసిన జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు

*భూపాలపల్లి టౌన్, జనవరి 18, ప్రభాతవార్త:*



ఇటీవలే భూపాలపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఎన్ రవి పదవి బాధ్యతలు స్వీకరించారు.. వారిని జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై చర్చించి వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.. వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగిందని జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణ, డివిజన్ అధ్యక్షులు జయప్రకాష్, వెంకన్న, సంజీవ్ తదితర రేషన్ డీలర్లు పాల్గొన్నారు

# అతివేగం ప్రమాధకరం

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్,జనవరి18,ప్రభాతవార్త:* అతివేగంతో వాహనాలు నడిపి రోడ్డుప్రమాదాలకు గురై కుటుంబ సభ్యులకు దుఖాన్ని మిగుల్చుతున్నారని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ రోడ్డు నిబంధనలపై ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా వాహనదారులు కొద్దిరోజులు మాత్రమే నిబంధనలు అనుసరిస్తూ మళ్లీ యదావిదిగా మారుతున్నారన్నారు. ఏ విషయంలోనైనా చట్టాలు కఠినంగా అమలు చేస్తే వచ్చే ఫలితాల కన్నా ప్రజలు స్వచ్ఛందంగా చట్టం పరిధిలో నడుచుకుంటేనే ఆశించిన ఫలితాలు వస్తాయని సూచించారు. గత కొన్ని రోజుల నుండి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డుప్రమాదాలకు గురైన వారిలో హెల్మెంట్ లేకుండా, సీటుబెల్టు పెట్టకుండా, పరిమితికి మించి



వాహనాలు నడిపిన వారే అధికంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా తాగి వాహనాలు నడిపే వారి వల్ల, ర్యాష్ డ్రైవింగ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలతో భారీగా ప్రాణనష్టం జరిగే అస్కారం ఉంటుందన్నారు. 18సంవత్సరాలు నిండిన తర్వాత రవాణశాఖ నుండి లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలు నడుపాలన్నారు. సెలఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగకూడదంటే వాహనదారుల్లో స్వచ్ఛందంగా మార్పు రావాలని సూచించారు. చట్టాలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**-సిఐ రవికుమార్**

*బయ్యారం,జనవరి18,ప్రభాతవార్త:*



సైబర్ నేరగాళ్లు బ్యాంకు లావాదేవీలను చోరి చేసే ప్రమాదం ఉందని వారిపట్ల బ్యాంకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని బయ్యారం సిఐ రవికుమార్ తెలిపారు. శనివారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో బ్యాంకు మేనేజర్లతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ బ్యాంకులోని వినియోగదారుల ఖాతాలు సైబర్ నేరగాళ్లు చోరి చేసే ప్రమాధం ఉందని, బ్యాంకు వినియోగదారులు వ్యక్తిగత అకౌంట్ నెంబర్లు ఇతరులకు ఎవరికి చెప్పవద్దన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండే విధంగా బ్యాంకు సిబ్బంది వినియోగదారులకు అవగాహన సదస్సులు నిర్వహించి అవేర్‌నెస్ తీసుకరావాలని కోరారు. ఎస్సై తిరుపతి, మండలంలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

## అర్హులందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలి

*మహబూబాబాద్ టౌన్,జనవరి18,ప్రభాతవార్త:* ప్రజాపాలన ధరఖాస్తు పెట్టుకున్న అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం సంబందిత వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా ఏ ఒక్కరికి కూడా రేషన్‌కార్డు అందజేయలేదని అందువల్లనే ఆ పార్టీని ప్రజలు గత ఎన్నికల్లో విస్మరించారన్నారు. ఒక్కో కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు పిల్లలు పెళ్లిలు చేసుకొని వేరుగా ఉంటున్నారని వారికి రేషన్ కార్డులు అందని ద్రాక్షలాగానే మిగిలిపోయాయన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో 200 వరకు ధరఖాస్తులు పెట్టుకోగా ప్రతి వార్డుకు 20,30 మందిని మాత్రమే ఎంపిక చేసినట్లు చెబుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటిలకు రేషన్‌కార్డు కీలకం కాబట్టి వెంటనే రేషన్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. రేషన్‌కార్డులు అర్హులైన వారందరికి అందాలంటే ధరఖాస్తు గడువు పొడిగించాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాంనాయక్, రాజు, నాగన్న, సైదులు, వెంకన్న, శ్రీనివాస్, మహేందర్, ప్రకాష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**-మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్**

*మహబూబాబాద్,జనవరి18,ప్రభాతవార్త:*



వాహన దారులందరు రోడ్డుభద్రతా నియమాలను పాటించాలని మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.సాయిచరణ్ తెలిపారు. రోడ్డుభద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు రోడ్డు సెఫ్టి, ట్రాఫిక్ నియమాలపై పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డితో కలసి మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్‌ను అనుసరిస్తూ జీబ్రాక్రాసింగ్ లను వినియోగించాలన్నారు. వాహనాలను ఓవర్‌టేక్ చేయడం, హెల్మెట్ ధరించడం, సీతాకాలం, వర్షాకాలంలో రోడ్డుపై ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై పిల్లలకు అర్ధమయ్యేరీతిలో అవగాహన కల్పించారు. ఈ నెల 1 నుండి 31వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజల్లో హర్షం


*మహబూబాబాద్ టౌన్,జనవరి18,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిసిసి భవన్‌లో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిని పట్టణ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొత్తరేషన్‌కార్డులు, గృహజ్యోతిపథకం, 500లకే గ్యాస్, ఇందిరమ్మ ఇల్లు పథకాలను అర్హులకే కేటాయించాలని ఈ సందర్భంగా వారు కోరారు. పార్టీ జెండాలు మోసిన కార్యకర్తలను వారి సేవలను గుర్తించాలని, రాబోయే కమిటీలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చోటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, పెరుమాళ్ల గుట్టయ్య, వార్డు కౌన్సిలర్ పొతురాజు రాజు, పట్టణ ఒబిసిసెల్ అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, టిపిసిసి ఎస్సిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ తిప్పర్తి శ్రీధర్, తేజావత్ శంకర్, చెన్న సీతారాములు, సంపంగి రామచంద్రు, వెంకన్న, ముంజల రాజేందర్‌గౌడ్, నరేష్, యుగందర్, గఫూర్, రామునాయక్, వెంకటస్వామి, దుర్గేష్ పాల్గొన్నారు.

## పారదర్శకంగా సర్వే నిర్వహించాలి

*మరిపెడ,జనవరి18,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుభరోసా, కొత్తరేషన్ కార్డుల జారి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని మరిపెడ మున్సిపాలిటి కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. శనివారం మున్సిపాలిటికేంద్రంలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబందనలకు అనుగుణంగా సర్వే నిర్వహించాలన్నారు. అవకతవకలకు ఎలాంటి తావు లేకుండా అర్హులందరికి దశల వారిగా సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మున్సిపాలిటి ప్రజలు సకాలంలో ఇంటి, నల్ల పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వారి వెంట హెల్త్ ఇన్‌స్పెక్టర్ వీరన్న, హన్సర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

*మహబూబాబాద్ రూరల్,జనవరి18,ప్రభాతవార్త:* నవోదయ ప్రవేశ పరీక్షలు శనివారం మహబూబాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి తెలిపారు. నవోదయ పరీక్షలు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, తెలంగాణ మోడల్‌స్కూల్, మరిపెడలోని సెయింట్ అగస్టీన్, మోడల్ స్కూల్, గూడూరులోని జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో పరీక్ష కేంద్రాలను నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో 1118మంది విద్యార్థులకు గాను 882మంది విద్యార్థులు పరీక్షకు హాజరైయ్యారని 236మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఆయన వెంట పరీక్షల నిర్వహణ అధికారి మందుల శ్రీరాములు ఉన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

*మహబూబాబాద్,జనవరి18,ప్రభాతవార్త:*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం టిడిపి పార్లమెంట్ సభ్యులు కొండపల్లి రాంచందర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి, ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ జగదీశ్వర్, పార్టీ నాయకులు భూక్య సునిత, కొండపల్లి రాంచంద్రమ్మ, సుతారపు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

*మరిపెడ,జనవరి18,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలోని బడుగు,బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆడిటోరియంలో తహశీల్దారు దొడ్డారపు సైదులు అధ్యక్షతన 96మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామిలను దశలవారిగా ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తుందని తెలిపారు. ప్రజలు ప్రతిపక్ష నాయకుల మాటలు విని మోసపోవద్దన్నారు. ఈ నెల 26నుండి రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డుల జారి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఎవరు కూడా అధైర్యపడొద్దని అర్హులందరికి పథకాలు అందుతాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇసుక పంపిణీ చేస్తామన్నారు. టిఆర్ఎస్ హయాంలో డోర్నకల్ నియోజకవర్గంలో బెల్లం, నల్లబెల్లం, ఇసుక దందా, గంజాయి తదితర అక్రమ వ్యాపారాలు జరిగాయని ఇక నుండి అలాంటి వాటికి స్థానం లేదన్నారు. త్వరలో మరిపెడ మున్సిపాలిటిలో 100పడకల ఆసుపత్రికి భూమిపూజ చేస్తామన్నారు. మున్సిపాలిటిలో కోర్టు, సబ్‌రిజిస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి కృషిచేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, రాంలాల్, అఫ్జల్, అంబరీష, వెంకన్న, బిక్కునాయక్, విజయనాయక్, రవినాయక్, సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారున్ని ప్రజాసేవకై సిద్ధమౌతున్న

నెల్లికుదురు,జనవరి 18, ప్రభాతవార్త

తెలంగాణ మలిదశ ఉద్యమంలో మొదటినుండి నేటి వరకు ఉద్యమనేత కేసిఆర్ సారధ్యంలో నాటి టిఆర్ఎస్,నేటి బిఆర్ఎస్‌లోనే ఉన్నామని,రాబోవు స్దానిక సంస్థల ఎన్నికల్లో గ్రామప్రజలకు సేవచేయాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం అదేశించి,రిజర్వేషన్ అనుకూలిస్తే నెల్లికుదురు గ్రామప్రజలకు ప్రజాసేవ చేయడానికి,గ్రామ సర్పంచ్‌గా పోటీ చేయడానికి సిద్దంగా ఉన్నట్లు నెల్లికుదురు గ్రామానికి చెందిన వీరగాని మల్లేష్‌గౌడ్ అశాభావం వ్యక్తం చేశారు.శనివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో తాను తెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసినప్పుడు నెల్లికుదురు గ్రామంలో నాటి తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన అతికొద్దిమందిలో తానునొకడినన్నారు.పార్టీలో గ్రామశాఖ అధ్యక్షులుగా,మండల ఉపాధ్యక్షులుగా, తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్‌గా పార్టీ నుండి పనిచేశానని,ప్రస్తుతం వచ్చే స్దానిక సంస్దల ఎన్నికల్లో అదేపార్టీ నేటి బిఆర్ఎస్ నుండి గ్రామ సర్పంచ్‌గా పోటీ చేయడానికి సిద్దపడుతున్నామన్నారు.ఈ విషయంపై పార్టీ పెద్దలను మాజీ ఎమ్మెల్యే,మాజీ ఎంపి, ఎమ్మెల్సీ,నేటి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులను కలుసుకునితీసుకొనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మద్ది వెంకన్న,కందగట్ల వెంకటేశ్వర్లు, సంతోష్, సూదగాని ఉపేందర్,ఎచ్ అశోక్, కొరెంల్లీతోపాటు కురియావుల క్రిష్ణయ్య ,రాజారాం, ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లకై ధరఖాస్తులు

నెల్లికుదురు,జనవరి 18, ప్రభాతవార్త



2025..26 విద్యాసంవత్సరానికి గాను మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో చేర్చుకునుటకై అడ్మిషన్ల కొరకు ధరఖాస్తులు కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి ఉపేందర్‌రావు తెలిపారు.శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.... ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో 100 నూతన అడ్మిషన్లుకు విద్యార్దుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించడంతో పాటు 7,8,9,10 తరగతిల్లో ఖాళిగా ఉన్న సీట్లకు అర్హులైన విద్యార్దులు 28వరకు అన్‌లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని, ఎస్సీ ,ఎస్టీ,బిసి,ఈడబ్ల్యూఎస్,పిఎచ్‌సీ విద్యార్దులు రూ.125,జనరల్ విద్యార్దులు రూ.200ల ఞీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్దులకు ఏప్రిల్ 13న ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను పారదర్శంగా నిర్వహించాలి

ఇనుగుర్తి,జనవరి 18, ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలను పారదర్శంగా నిర్వహించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఇనుగుర్తి సిపిఎం గ్రామశాఖ అధ్యక్షులు ఆవుల వెంకనన ఆధ్వర్యంలో విస్తృత స్దాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాటత్లాడుతూ.. .ప్రభుత్వ పథకాలు ఆర్హులైన వారందరికి అందే విదంగా కృషి చేయాలని,భూమి లేని కూలీలకు రూ.12వేలు ఇస్తామన్నా ప్రభుత్వ హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కావటి నర్సయ్య,బండి సత్యం, తోట యాకమ్మ,ఆవుల ఉప్పలయ్య,మట్టపల్లి హరీష్,అనీల్,పేశెట్టి ఉప్పలయ్య, సుంకరి జన్నయ్య,అమీర్,బూర వెంకటయ్య,గుజ్జునూరి వెంకటమ్మ పాల్గొన్నారు.

## ప్రజా పాలన కాదు,పక్షపాత పాలన

చిన్నగూడూరు,జనవరి18,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలన కాకుండా పక్షపాత పాలన కొనసాగుతుందని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్ అన్నారు. శనివారం మండలంలోని మేఘ్యతండాలో నిర్వహించిన సర్వేలో వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రజలందరు రేషన్‌కార్డు కొరకు ధరఖాస్తు చేసుకుంటే నేడు గ్రామానికి వచ్చే అధికారులు ధరకాస్తు దారుల వివరాలు లభ్యంకావడం లేదని అనడం శోచనీయం అన్నారు. అర్హులందరికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట చిరంజీవి, రాము తదితరులు ఉన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

తొర్రూరు,జనవరి 18,ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో శనివారం ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ ందర్భంగా ఎన్టీఆర్ తఅభిమానుడు,మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య మాట్లాడుతూ పేద ప్రజల కోసం అహర్నిశలు పాటుపడి తెగుగుజాతిని గర్వించే విధంగా కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు.ఎన్టీఆర్ సినీ పరిశ్రమకు రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని,పేదల సంక్షేమం కోసం పాటుపడిన మహానీయుడని కొనియాడారు.కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డు ప్రకటించాలని కోరారు.త్వరలో ఎన్టీర్ అభిమానుల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ఎన్టీర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోఆరరు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు పేర్ల జంపన్న,ఎన్నమనేని శ్రీనివాసరావు,గుగులోత్ శంకర్,కర్నే నాగరాజు,ధరావత్ జై సింగ్,డి కుమారస్వామి,భోగ భాస్కర్,శ్రీనివాస్,రాయిశెట్టి వెంకన్న,కోయ్యాడ సాంబశివ, పులేందర్ ,ప్రదీప్ రెడ్డి,తూర్పాటి రవి,అలిసేరి రవిబాబు,సముద్రాల సోమన్న, మంగళపల్లి ఆశయ్య,మురళి,భూతం భరత్,పేర్ల ఉప్పలయ్య, పత్తి శ్రీనివాస్,మాలిక్,మందాటి వెంకన్న,గీతగాని వెంకన్న, రాజా, సైదులు, బాలు నాయక్, మహేందర్, చింతరంజన్,నారాయణ పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం గ్రామకమిటీల ఎన్నిక

ఇనుగుర్తి,జనవరి 18, ప్రభాతవార్త



ఇనుగుర్తి,అయ్యగారి పల్లి గ్రామ కమిటీల ఎన్నికను ఏకగ్రీవంగా శనివారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నీలం శ్రీనివాస్,చందా గోపి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.ఇనుగుర్తి గ్రామశాఖ అధ్యక్షులుగా కొంతం సురేందర్,ఉపాధ్యక్షులుగా పింగిలి వీరన్న,అయ్యగారి పల్లి గ్రామ కమిటీ అద్యక్షులుగా మలిశెట్టి రవి,ఉపాధ్యక్షులుగా బొల్ల కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా చీకటి స్టాలిన్‌లతోపాటు ఇరు మండలాల గౌరవ అధ్యక్షులు వద్దిరాజు కిషన్‌ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన సలహాదారులు తుంపల్లి శ్రీనివాస్,మండల అద్యక్షులు కముటం శ్రీనివాస్,వద్దిరాజు దేవేందర్,మాజీ సర్పంచ్ మామిడి శోభన్,జనార్దన్,మలిశెట్టి శ్యాం,మద్దికుంట్ల వెంకన్న,గుండ్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## హైద్రాబాద్‌లో మండలవాసి విద్యుత్‌సాక్‌తో మృతి

ఇనుగుర్తి,జనవరి 18, ప్రభాతవార్త



బతుకుదెరువుకోసం వెళ్ళి కొన్ని సంవత్సరాలుగా హైద్రబాద్ అబ్బిగూడలో నివాసం ఉంటున్న మండలంలోని చీన్యాతండ శివారు ఐలయ్యబావి తండాకు చెందిన బానోతు బాలు (37),పనిలో బాగంగా అబ్బిగూడ సైంటిస్టు కాలనీలోని శుభనందిని చిట్‌ఫండ్ బోర్డు తీస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందినట్లు బార్య శాంత తెలిపారు.కాగ మృతునికి బార్యతోపాటు సౌమ్య,ప్రణిత్‌లు ఉన్నారు.ఇది ఇలా ఉంటే ఇదే సంఘటనలో సూర్యపేట జిల్లా తుంగతూర్తి మండలం దేవిని గుట్ట తండాకు చెందిన మృతుడు బాలు బామ్మార్ది మల్లెషం (27) మృతి చెందగా బావబామ్మర్దులు మృతి చెందటంతో అకుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## సాగుకు యోగ్యమైన భూములకే రైతు భరోసా

తొర్రూరు,జనవరి 18,ప్రభాతవార్త



సాగుకు యోగ్యమైన భూములకే రైతు భరోసా సాయం అందుతుందని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల స్పష్టం చేశారు.శనివారం డివిజన్ కేంద్రంలోని సర్వీ నగర్‌లో వ్యవసాయ భూములను వ్యవసాయ అధికారులు పరిశీలించారు.సాగుకు యోగ్యంగా లేని పలు భూములను గుర్తించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు భరోసా పథకం కోసం సాగుకు యోగ్యంగాలేని భూములపై సర్వే నిర్వహిస్తున్నామని,ఈ నెల 20 వరకు సర్వే కొనసాగుతుందని తెలిపారు.సాగుకు యోగ్యంగా లేని భూముల జాబితాను ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల్లో ప్రదర్శిస్తామని తెలిపారు.రైతు భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.12 వేల సాయం అందిస్తుందని తెలిపారు.రాళ్లు రప్పలు,గుట్టలు,రోడ్ల నిర్మాణలో పోయిన భూములు,రియల్ ఎస్టేట్ వెంకర్లకు రైతు భరోసా సాయం అందదని తెలిపారు.సాగులో ఉన్న భూములకు రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏవో భాస్కర్,ఏఈఓలు దీపిక భరత్,మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గార్ల యువతి దాసరి శైలజకు డాక్టరేట్

గార్ల, జనవరి18 ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా, గార్లమండల కేంద్రానికి చెందిన దాసరి రాజయ్య, వెంకట లక్ష్మీ కూతురు దాసరి శైలజకు జెఎన్‌టియుహెచ్‌యూనివర్సిటిలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పొందింది. హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ (జెఎన్‌టియుహెచ్) యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ అండన కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ బెన్‌కాప్ పర్యవేక్షణలో ఆప్టిమైజ్డ్ ట్రస్ట్‌బేస్‌డ్ ఫ్రీక్వెన్సీ అలకేషన్ ప్రోటోకాల్ ఫర్ పాత్ ఆప్టిమైజేషన్ ఇన్ వేకప్ రేడియో అనే అంశానికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు శైలజ తెలిపింది. మండల కేంద్రానికి చెందిన శైలజ ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నట్లు, పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్లకు ఆమే కృతజ్ఞతలు తెలిపారు. కాకతీయ యూనివర్సిటిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న మండల కేంద్రానికి చెందిన శైలజ డాక్టరేట్ పొందడాన్ని హర్షిస్తు గార్లమండల ప్రముఖులు, వివిద రాజకీయపార్టిల నాయకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

*కొత్తగూడ జనవరి 18 ప్రభాత వార్త :*

మండల కేంద్రం లోని గాంధీనగర్ లో కొత్తగూడ. గంగారం మండలాలకు చెందిన కార్యకర్తలతో నిర్వహించిన సమావేశం శనివారం



నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి పాల్గొని మాట్లాడుతూ రెండు మండలాల్లో కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడుతున్నాయని కార్యకర్తలు ప్రతి ఒక్కరిని కలుపుకొని సర్పంచ్లను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని,కార్యకర్తలు ఎవరు కూడా పార్టీ మారవద్దని,సర్పంచ్ ఎన్నికలలో నిలబడిన అభ్యర్థులను తప్పకుండా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.కావున కార్యకర్తలు టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గారెంటీలు అమలు చేయడంలో విఫలమైందని గుర్తు చేయాలన్నారు. అందరూ ఒక సైనికులు వలె పనిచేయాలని.అభ్యర్థులను మీరే సూచించుకోవాలని.ఎవరు కూడా పోటీ పడకూడదని గెలుపు ఉండే అభ్యర్థులను మాత్రమే ప్రకటించుకోవాలిని అన్నారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కొమ్ము బోయిన వేణు, అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, రమేష్, అజ్మీర రాజన్న లతో పాటు వంద మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

*కొత్తగూడ జనవరి 18 ప్రభాత వార్త*



మండలంలోని లడాయి గడ్డ కు చెందిన యుద్ధం రాజు, పింగిలి సందీప్ టిఆర్ఎస్ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

*గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవోదయ విద్యాలయాల్లో ప్రవేశం కొరకు నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలు శనివారం గూడూరులో ప్రశాంతంగా జరిగాయి. గూడూరు పాత సమితి పరిధిలోని మండలాలతో పాటు ఇతర మండలాల నుండి కూడా ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 198 మందికి గూడూరులోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను పరీక్షా కేంద్రంగా ఏర్పాటు చేసారు. కాగా ఈ ప్రవేశ పరీక్షకు శనివారం 166 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాసారు. నవోదయ విద్యాలయాల్లో ఆరవ తరగతి ప్రవేశం కొరకు ఈ ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. సెంటర్ లెవల్ పరిశీలకుడిగా ఎ.ఎం. ఆజాద్ చంద్రశేఖర్, సిసిగా హరిశంకర్, సూపరిండెంట్గా సదాశివలు వ్యవహరించారు. ముందు జాగ్రత్త చర్యగా స్థానిక పోలీసులు పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహించారు.



## పథకాల సర్వేకు ప్రజలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలలో లబ్దిదారుల ఎంపిక కొరకు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వేలకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ కోరారు. మండలంలోని దామరవంచ ప్రాంతంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ



భరోసా, కొత్త రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి నిర్వహిస్తున్న సర్వేను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేల నిర్వహణ ద్వారా పథకాల అమలుకు లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతున్నదన్నారు. ప్రజలు సహకరిస్తేనే సర్వే వేగవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ నాలుగు పథకాలు అర్హులైన ప్రతి ఇంటికి అందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. సర్వే సిబ్బంది తాము నిర్వహిస్తున్న సర్వేకు సంబంధించిన వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదు చేసేందుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పాల్గొనాలన్నారు. వ్యవసాయానికి అనువుగాలేని భూముల విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలన్నారు. ఈనెల 20 వరకు సర్వేలు జరుగుతాయని, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహించిన అర్హుల జాబితాను సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూలు ప్రకారమే సర్వే, గ్రామసభలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్ స్వేత, మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెంగలో అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ

*గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త*

మండలంలోని గుండెంగ గ్రామంలో అక్కడి అంబేద్కర్ యువజన సంఘం గ్రామశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత



బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 15 మంది సంఘ సభ్యులు రక్తదానం చేసారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో గూడూరు సిఐ బాబురావు, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, అంబేద్కర్ యువజనసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందిక సుమన్‌తోపాటు పలువురు స్థానిక ప్రముఖులు, ఎవైఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులకే అందాలి

*కేసముద్రం, జనవరి 18, ప్రభాతవార్త*

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకే అందేలా చూడాలని సిపిఎం మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న కోరారు. ఈమేరకు శనివారం ఎంపిడిఒ క్రాంతికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలు గాలి మాటలుగా నిలవకుండా ఉంటాలంటే ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు చేరాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బండి దర్గయ్య, వాగంటి కిషన్, సూర్ణపు ఉప్పలయ్య పాల్గొన్నారు.




## ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యూ ఐక్యత సభను జయప్రదం చేయాలి

*కొత్తగూడ జనవరి 18 ప్రభాత వార్త*

పితృస్వామ్యాన్ని స్థిరీకరిస్తున్న మతోన్మాదానికి, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం అని ప్రగతిశీల మహిళా సంఘం పిఒడబ్ల్యూ ఐక్యత సభను జనవరి 24 న మంచిర్యాలలో నిర్వహిస్తున్నారు.రెండు రాష్ట్ర కమిటీలు ముద్రించిన వాల్ పోస్టర్స్ ను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పొలదుగు కృష్ణ స్మారక భవనంలో శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు జిల్లా నాయ



కురాలు తోలెం నిర్మల మాట్లాడుతూ మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం లక్ష్యంగా 1974 సంవత్సరంలో స్థాపించిన మహిళా సంఘం ఆనాటి నుండి నేటి వరకు మహిళలపై హింసకు వేధింపులకు, అశ్లీల అసభ్య సంస్కృతికి,వరకట్న వేధింపులు, హత్యలకు లైంగిక అత్యాచారాలకు వ్యతిరేకంగా తన కార్యక్రమాలను, ప్రారంభించిందని ఆ తర్వాత అధిక ధరలకు, అవినీతికి నిరుద్యోగానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నదని వారు అన్నారు. మహిళలపై అణచివేతకు, అసమానతలకు, పితృస్వామ్య ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఉద్యమించి పితృస్వామ్యాన్ని స్థిరీకరిస్తున్న మతోన్మాదానికి, కార్పొరేట్ కరణకు వ్యతిరేకంగా పోరాడాలని వారు అన్నారు. రాష్ట్రంలో బలమైన ప్రగతిశీల మహిళా సంఘం అభివృద్ధికై ఐక్యత సభ ఉపయోగపడుతుందని దీనికి శ్రామిక వర్గ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం పిఒడబ్ల్యూ నాయకురాళ్లు రమా, లక్ష్మి, స్వప్న, సంధ్య, మల్లమ్మ, సరోజన,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

### విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

*కొత్తగూడ జనవరి 18 ప్రభాత వార్త :*

ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పి డి ఎస్ యు మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినప్పటికీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమస్యలు పరిష్కరించకపోవడం సిగ్గుచేటని అన్నారు. అంతేకాకుండా విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాసిరకంగా పెట్టడం సిగ్గుచేటు అని అన్నారు.విద్యార్థుల భోజనం చాలీచాలని నిధులతో పెడుతున్నారని, విద్యార్థుల భోజనానికి అధిక నిధులు కేటాయించి నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు ఫర్నిచర్ త్రాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ఈ సమస్యలను పరిష్కారం చేయాలని లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన రాస్తారోకోలు కార్యక్రమాలను పూనుకుంటామని హెచ్చరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పిడిసు నాయకులు నవీన్, ప్రవీణ్, హేమంత్, సంతోష్, ప్రకాష్, సిద్ధు, సాగర్, తదితరులు



# అగ్ని గుండాలతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**ఏడు లక్షల వీరన్న భక్తులు దర్శనం**

**అన్ని శాఖ అధికారులకు ధన్యవాదాలు: ఈఓ కిషన్ రావు, చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా**

**భీమదేవరపల్లి జనవరి 18 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర బ్రహ్మోత్సవాలు అగ్ని గుండాలతో ముగిశాయి. సంక్రాంతి పర్వదినాన వీరన్న బ్రహ్మోత్సవాలు ఈనెల 10న వీరభద్ర కళ్యాణంతో మొదలై నవరాత్రి బ్రహ్మోత్సవాలకు అగ్ని గుండాల వరకు ఏడు లక్షల వీరన్న భక్తులు హాజరై దర్శించుకుని గుమ్మడికాయ కోర మీసాలు మొక్కులు చెల్లించి కోరుకున్న కోరికలు కోరా మీసాలోడు తీరుస్తాడని నమ్మకంతో మళ్ళీ వచ్చే సంక్రాంతి బ్రహ్మోత్సవాలకు దర్శించుకుంటావని భక్తులు కోరుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు: స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గత సంవత్సరం మొక్కుకున్న మొక్కులను ముడుపులు, గుమ్మడికాయ సమర్పించి ఆయురారోగ్యాలతో రాష్ట్ర ప్రజలు ఉండాలని కోరుకున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ పొడితల ప్రణవ్, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి, హనుమకొండ సిపి అంబరీష్ కిషోర్, బ్రహ్మోత్సవాలకు హాజరయ్యారు. ఈ బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర నలుమూలలైన హైదరాబాద్ సిద్దిపేట్ జనగాం కరీంనగర్ వరంగల్ హనుమకొండ ఆదిలాబాద్ పెద్ద పెల్లి జిల్లాల మండలాల లో వీరన్న భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. వీరన్న బ్రహ్మోత్సవాల ప్రత్యేకతలు: మాజీ ప్రధాని పివి కుటుంబీకుల ఎడ్లబండ్ల రథం పాటు, కొత్తపల్లి గ్రామరతాలు ఆకర్షణీయంగా నిలిచి బ్రహ్మోత్సవాలకే హైలెట్గా నిలిచాయి. వేలేరు మేక రతం: బండ్ల రకాల కంటే ముందే మేక రథం వేలేరు గ్రామ నుండి వీరభద్ర ఆలయ చుట్టూ ప్రదక్షిణ చేసి ఎడ్లబండ్ల రకాలు వాహనాలు ప్రదక్షిణలు చేయడం ఆనవాయితీ. పిల్లలను ఆహ్లాదపరిచే జెవన్టి వీల్స్, స్వీట్ దుకాణాలు ఫోటో దుకాణాలు, పిల్లల ఆట వస్తువుల దుకాణాలు ఆకర్షణీయంగా నిలిచాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేకంగా హనుమకొండ సిపి ఏసిపి ఎల్కతుర్తి సీఐ స్థానిక ఎస్సై సాయిబాబాకు తోపాటు 500 పోలీస్ సిబ్బందికి 1250 పారిశుద్ధ కార్మికులు ఆలయ ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా చేస్తూ కృషి చేసిన గ్రామపంచాయతీ సిబ్బందికి విద్యుత్ సిబ్బందికి, వైద్య ఆరోగ్య సిబ్బందికి, పశువైద్య సిబ్బందికి అన్ని శాఖల అధికారులకు సమిష్టిగా కృషి చేసిన ఆలయ సిబ్బందికి ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు. ఆలయ ఈవో కిషన్ రావు ఉత్సా కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా అభినందనలు తెలిపారు






# డబ్బులు ఎవరికి ఊరికే రావు..

## హన్మకొండ లో లలిత జువెల్లర్స్ నేడే ప్రారంభం..

**హన్మకొండ బ్యూరో. ప్రభాత వార్త. జనవరి 18.**




డబ్బులు ఎవరికి ఊరికే రావు అంటూ మహిళా లోకం మనస్సు దోచుకొని నేడు హన్మకొండ మహిళల కోసం లలిత జువెల్లర్స్ మార్ట్ ను ప్రారంభించనున్నారు. ప్రారంభానికి ప్రత్యేక ఆకర్షణ గా సినీ నటులు పిలవకుండా తానే ఒక బ్రాండ్ అంబాసిడర్ గా పేరు తెచ్చుకున్న కిరణ్ కుమార్ లోకల్ ప్రముఖుల తో షో రూం ప్రారంభించనున్నారు. అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి ,స్థానిక కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు ప్రారంభించనున్నారు.

# సర్వేలో వేగం పెంచాలి...

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :**

సర్వే పూర్తి చేయుటకు రెండు రోజులు మాత్రమే సమయం ఉందని, సర్వే లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడానికి క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న సర్వేపై శనివారం రెవెన్యూ, పంచాయతీ రాజ్, మండల ప్రత్యేక అధికారు లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో తప్పులు లేకుండా భాధ్యతగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాన్నారు. క్షేత్ర స్థాయి విచారణలో సమగ్రమైన ఖచ్చితమైన సరైన డేటాను సేకరించాలని అన్నారు. టీములు ప్రజలతో నేరుగా మమేకమై సమగ్ర సమాచారం సేకరించాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు లబ్ది చేకూరేలా చూడటమే మన కర్తవ్యమని కలెక్టర్ సూచించారు. రైతు భరోసా పథకం ద్వారా చిన్న, సన్న కారు రైతులకు వ్యవసాయ యోగ్యమైన



భూములకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన రైతులకు లబ్ధి చెకూర్చేందుకు సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాయని తెలిపారు. వ్యవసాయానికి పనికిరాని భూముల వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే 20 వ తేదీ వరకు పూర్తి చేయాల్సి ఉన్నదని, వేగం పెంచాలని సూచించారు. సర్వే పూర్తిగా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాల్సిన భాధ్యత మనపై ఉందని జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రానున్న రెండు రోజులు మండల ప్రత్యేక అధికారులు సర్వే పై మరింత ఫోకస్ చేయాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డిఓ రవి, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అంగరంగ వైభవంగా అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు, ప్రభాతవార్త :**

గణతంత్ర దినోత్సవ వేడుకలకు అంగరంగ వైభవంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్ డి ఓ వెంకటేష్ లతో కలసి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని వాటికి సంబంధించిన సందేశాలను, స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలను తంగేడు మైదానంలో నిర్వహించాలని నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ గోపాలరావు, డి పి ఓ దేవ్ రాజ్, సి పి ఓ ప్రకాష్, డిసి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డి సి ఓ సర్దార్ సింగ్, డి డబ్లూఓ శిరీష, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి భూమి పూజ మంత్రి సీతక్క



**కొత్తగూడ జనవరి 18 ప్రభాత వార్త :**

మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఆవరణంలో 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం స్థలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కొరకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ కార్యాలయం నిర్మించి పార్టీ కార్యకర్తలకు, మండల కేంద్రానికి వచ్చిపోయే ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండేందుకు నిర్మాణం చేస్తానని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఎప్పుడు పార్టీ కార్యాలయం కోసం ఆలోచించలేదని, ఎక్కడ కూడా పార్టీ కార్యాలయం లేదని, అనునిత్యం ప్రజల కోసమే పాటుపడే పార్టీ అని,కార్యాలయం కోసం పట్టించుకోలేదని,135 సంవత్సరాల కలిగిన పార్టీకి కార్యాలయం లేకపోవడంతో ఢిల్లీలో జాతీయ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి సోనియాగాంధీ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రతి కార్యకర్త, నాయకులు సహకారంతో పార్టీ కార్యాలయాన్ని నిర్మించాలని కోరారు. ఇది మన ఇల్లు భవిష్యత్తులో మన ఉన్న లేకున్నా భవిష్యత్ తరాల వారికి ఉపయోగపడే విధంగా ఉంటుందన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్ ప్రతి కార్యకర్త ప్రభుత్వం చేసిన పథకాలపై ప్రజలకు తెలియజేస్తూ బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వం ఏదైనా స్కీం పెట్టడంతోనే బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు లేనిపోని విమర్శ చేస్తా ఉన్నారన్నారు. వాళ్లని ఒకటే అడగాలి వారు పేదలకు ఏమి ఇచ్చారు. 500 కోట్లు కలిగి ఉన్న ఆస్తినోళ్లకి రైతు బంధు ఘనత టిఆర్ఎస్ పార్టీ అన్నారు. ఎంతోమంది చిన్న సన్నగా రైతులను బిఆర్ఎస్ పార్టీ గుర్తించలే, ఈరోజు కాంగ్రెస్ పార్టీ సన్నబడ్లతో రైతులకు బోనస్ సిచ్చుకుంటూ పోతుంటే, దాన్ని తప్పుపడుతున్నా రని అన్నారు. ఉచిత బస్సు, 500 గ్యాస్ సిలిండర్, ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు సుంకర పోయిన మొగిలి, జిల్లా అధ్యక్షులు రూప్ సింగ్, గ్రామ కమిటీ కోశాధికారి రాజం సాంబయ్య, వెలుదండి వేణు, గుమ్మడి సమ్మయ్య, ఇర్ప రాజేశ్వర్, ప్రశాంత్, రంజిత్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, ఉబ్బని శ్రీహరి, సిరిగిరి సురేష్, చెన్నూరు మహేందర్, జిమ్మిడి సర్దార్, వజ్జ బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# ఫుట్ బాల్ పోటీలను ప్రారంభించిన వరంగల్ సిపి

**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త :**

మూడవ వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 క్రీడా పోటీల్లో భాగంగా రెండవ రోజు శనివారం కాజీపేటలోని సెయింట్ గాబ్రియేల్స్ పాఠశాల మైదానంలో సెంట్రల్ జోన్, ఆర్మ్డ్ పోలీస్ విభాగాల మధ్య నిర్వహిస్తున్న ఫుట్ బాల్ మ్యాచ్ ను సిపి అంబర్ కిశోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా సిపి ఆటగాళ్లను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. అనంతరం కాసేపు క్రీడాకారులతో కలిసి ఫుట్ బాల్ మ్యాచ్ ఆడారు.



## డార్వినిజం మరియు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథంపై హాఫ్ డే వర్క్‌షాప్ ప్రొఫెసర్ కె.లక్ష్మా రెడ్డి

ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం జనవరి18 :

ఈ రోజు ఆదివారం 19.1.2025 న (ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు) విశ్వేశ్వరయ్య సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్ భవనము, విగి వరంగల్ లో ప్రొఫెసర్ ఎల్.ఆంజనేయులు గారి ప్రోత్సాహంతో, గితిశీ, రాష్ట్రీయ ఆవిష్కార అభియాన్, బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్ ఎన్ఐటి వరంగల్, స్కోప్ ఎన్ ఐ టి, జ్ఞాన విజ్ఞాన వేదికల సంయుక్త ఆధ్వర్యంలో, సైన్స్ కమ్యూనికేషన్ కార్య శాల ఏర్పాటు చేయడ మైనది. ఈ కార్యశాలలో నిత్య జీవితంలో సైన్స్ పాత్ర అనే అంశంపై చర్చా గోష్టి ఉంటుంది. ఇందులో భాగంగా మీరు ఎక్కడ నుండి వచ్చారు? (జాతుల మూలం, డార్విన్ సిద్ధాంతం) ; బిల్డింగ్ బ్లాక్స్ ఆఫ్ లైఫ్ (స్టెమ్ సెల్స్ మరియు బయో మెటీరియల్స్ ; గో గ్రీన్ అండ్ బ్రీత్ క్లీన్ (మంచి రేపటి కోసం) ఉపన్యాసాలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా సైన్స్ ఉపాధ్యాయులు, సైన్స్ రిసోర్స్ పర్సన్లు, మరియు సైన్స్ ప్రేమికులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో రిజుజు అధ్యక్ష కార్యదర్శులు రీ పురుషోత్తం, శి.బిక్షపతి, డాక్టర్ రాములు, ఉమామహేశ్వర రావు, శ్రావణ్ కుమార్, వకలాభరణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రథమ సంవత్సరం కాంటాక్ట్ తరగతులకు హాజరు కావాలి : ఆచార్య సుంకరి జ్యోతి

ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) జనవరి 18:

ఈ ఆదివారం జనవరి 19 వ తేదీన అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కాంటాక్ట్ తరగతులను నిర్వహిస్తామని కోర్సు కోఆర్డినేటర్ ఆచార్య సుంకరి జ్యోతి తెలిపారు. ఇందులో భాగంగా ప్రథమ సంవత్సరం ఎంఎ ఇంగ్లీష్, తెలుగు, హిస్టరీ, ఎకనామిక్స్, సోషియాలజీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అలాగే ఎమ్మెస్సీ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ మరియు మ్యాథమెటిక్స్, ఎం కామ్, లీలిష్లీ మరియు తీలిష్లీ తరగతులు ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహిస్తామని విద్యార్థులు అందరూ సకాలంలో హాజరై తమ తమ కోర్సులను నేర్చుకోవాల్సిందిగా కోరారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

జనవరి 18, ప్రభాతవార్త బాలసముద్రం :

శనివారం ఉదయం ఆటో డ్రైవర్ పులి సమ్మయ్య తన ఆటోలో ఒక వ్యక్తి సూట్ కేస్ మర్చిపోగా దానిని తీసుకొని వచ్చి హనంకొండ ఇన్స్పెక్టర్ గారికి అప్పగించడం జరిగింది. ఎవరైనా ఎవరైనా పోగొట్టుకున్న వారు ఉంటే హనుమకొండ పోలీస్ స్టేషన్ వచ్చి తగు ఆధారాలు చూపించి తీసుకోవాల్సిందిగా హనుమకొండ ఇన్స్పెక్టర్ వై సతీష్ తెలియజేశారు. ఈ సందర్భంగా హనుమకొండ సిఐ సతీష్ మాట్లాడుతూ నిజాయితీగా సూట్ కేసులు తీసుకొచ్చి పోలీస్ స్టేషన్లో అప్పగించిన ఆటో డ్రైవర్ పులి సమ్మెను అభినందించారు.




## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో అక్రమంగా కొనసాగుతున్న గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు చేపట్టారు. నాటుసారాపై స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నర్సంపేట ఎక్సైజ్ అధికారులు చెన్నారావుపేట పోలీసుల ఆధ్వర్యంలో ఈ దాడులు చేపట్టారు. అందిన సమాచారం మేరకు మండలంలోని తోపనగడ్డతండ, ఐద్యతండాల్లో శనివారం తెల్లవారుజామునే దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 16 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని 400 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్‌రెడ్డిలు తెలిపారు. ఇందుకు బాధ్యులైన బోడ బుజ్జి, లకావత్ రేణుక, గుగులోతు వెంకన్న, భూక్య రమేష్‌లపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రంలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణం,

**బస్ స్టేషన్ల విస్తరణకు ఆర్టీసీ బోర్డు అనుమతి**

**హైదరాబాద్ బస్ భవన్ లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశమైంది. కొత్త డిపోలు, బస్ స్టేషన్ లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది.**

జనవరి 18 ప్రభాతవార్త బాలసముద్రం :

1. పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లిలో కొత్త బస్ డిపో కోసం నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు కేటాయిస్తూ అనుమతులు. 2. ములుగు జిల్లా ఏటూరునాగారంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.6.28 కోట్లు కేటాయిస్తూ అనుమతులు. 3. ములుగు జిల్లా ములుగు లో కొత్త బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 5.11 కోట్లు కేటాయిస్తూ అనుమతులు. 4. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో కొత్త బస్ స్టేషన్ కోసం రూ. 3.75 కోట్లు కేటాయిస్తూ అనుమతులు. 5.ఖమ్మం జిల్లా మధిరలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ.10.00 కోట్లు కేటాయిస్తూ అనుమతులు. 6. ములుగు జిల్లా మంగపేటలో కొత్త బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 51.00 లక్షలు కేటాయిస్తూ అనుమతులు. 7., పెద్దపల్లి జిల్లా మంథని బస్ స్టేషన్ విస్తరణ కోసం రూ.95.00 లక్షలు కేటాయిస్తూ అనుమతులు. 8. సూర్యాపేట జిల్లా కోదాడ్ వద్ద ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 17.95 కోట్లు కేటాయిస్తూ అనుమతులు. 9. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే "సరస్వతి పుష్కరాల" దృష్ట్యా ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయిస్తూ ఆర్టీసీ బోర్డు అనుమతులు ఇచ్చింది.ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న 97 డిపోలు బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని.. అందుకు అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు ఉన్నవాటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఒకవైపు కొత్త బస్సులను కొనుగోలు చేస్తూనే.. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

## డీలర్ కుటుంబానికి చేయూత

నల్లబెల్లి, జనవరి 18, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రేషన్ డీలర్ జన్ను ప్రభాకర్ గుండెపోటుతో మృతిచెందారు. నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల



మేరకు నల్లబెల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షులు మర్రి రాజు, వర్కింగ్ అఖిల్, యాదవ్, కన్వీనర్ నరేష్‌యాదవ్, సాల్మన్, ఏలియా, కిషోర్, సిద్ధూ, సుమన్, హరీష్, పవన్, పోశాలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీ ఒకరికి గాయాలు

దుగ్గొండి, జనవరి 18, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి తొగర్రాయి క్రాస్ సమీపంలో శనివారం జరిగింది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన ఎలిగొండ వివేక్ వరంగల్ నుండి తొగర్రాయికి ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో తొగర్రాయి క్రాస్ వద్ద నర్సంపేట నుండి మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై వరంగల్‌కు వెళుతున్న క్రమంలో ట్రాక్టర్‌ను తప్పించబోయి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వివేక్‌కు తీవ్ర గాయాలై కాలు విరిగిందన్నారు. చుట్టు పక్కల వారు గమనించి 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారన్నారు.

## మృతుని కుటుంబానికి చెక్కు అందించిన యూనియన్ బ్యాంక్

నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త

ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన క్రింద మంజూరి అయిన రూ.2లక్షల చెక్కును స్థానిక యూనియన్ బ్యాంక్ అధికారులు బాధిత




కుటుంబానికి శనివారం అందజేశారు. నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన నల్ల యాదగిరి ప్రధానమంత్రి జీవన జ్యోతియోజన క్రింద సంవత్సరానికి 436 రూపాయలు ఇన్సూరెన్స్ చెల్లించారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో రూ.2లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సబ్ మేనేజర్ ప్రశాంత్, సిబ్బంది రాజేందర్ శ్యామ్, రమేష్‌తో పాటు బ్యాంకు మిత్ర అడ్డగట్ల శంకర్, పదాల రాజు తెలిపారు.

## నా భూమి వివాదాన్ని పరిష్కరించండి

నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త

పట్టణంలోని వల్లభ్‌నగర్‌లో ఉన్న తనకు గల భూ వివాదాన్ని పరిష్కరించాలని బాధితుడు గట్టి పాపయ్య అధికారులను కోరుతున్నాడు. శనివారం ఆయన పత్రికలకు విడుదల చేసిన ఫిర్యాదు మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తాను కోయ కులంనకు చెందిన వాడినని రజాకారుల సమయంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత గిరిజనులను తీసుకొచ్చి వల్లభ్‌నగర్‌లో జీవనోపాధి చూపించారని ఇందుకు గాను సర్వే నెంబర్ 111లో తన తండ్రి మానయ్యకు కొంత భూమి ఇచ్చారని తెలిపారు. 1972వ సంవత్సరంలో రెండు ఎకరాల ఐదు గుంటల భూమికి ప్రభుత్వం శాశ్వత పట్టా ఇచ్చిందన్నారు. 1995లో సర్వే నెంబర్ 111/1/121లో మెట్ట భూమి ఎకరం 35 గుంటలు పట్టా నెంబర్ 69లో ఉందన్నారు. 1998లో తన తండ్రి మృతిచెందగా అట్టి భూమిని తన పేరా ధరణి పోర్టల్‌తో ఎక్కించుకున్నారన్నారు. 1984లో డిగ్రీ కళాశాల స్థాపించిన సమయంలో ప్రహరి గోడ నిర్మించేందుకు అధికారులు యత్నించగా మా తండ్రి అభ్యంతరం తెలిపాడన్నారు. అప్పటి నుంచి భూమి కాలిగానే ఉందని తెలిపారు. అనంతరం 2021లో అప్పటి ప్రిన్సిపాల్ భూమిలో కందకాలు తవ్వి చెట్లు నాటించడానికి ప్రయత్నించాడని అందుకు తాను రాష్ట్ర గవర్నర్, డిప్యూటీ కలెక్టర్, టిడబ్ల్యూయు ఏటూరునాగారం, నర్సంపేట ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోగా భూమి సర్వే చేసి హద్దులు పెట్టాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. 2023లో హైకోర్టును ఆశ్రయించగా జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌కు ఇట్టి భూమి వివాదాన్ని పరిష్కరించాలని అధికారులను ఆదేశించినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా 23-08-2024 రోజున స్థానిక ఎమ్మెల్యేను సైతం భూ సమస్య పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఈ నెల 10న స్థానిక తహసీల్దార్‌కు తన భూమికి హద్దులు నిర్ణయించి సమస్య పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తన భూమి సమ్యను పరిష్కరించాలని పాపయ్య ఆవేదనను వ్యక్తం చేశారు.



## సర్వేను పరిశీలించిన జిల్లా కార్యనిర్వహణాధికారి

నెక్కొండ, జనవరి 18, ప్రభాతవార్త

మండలంలోని సీతారాంపురం గ్రామంలో జరుగుతున్న సర్వేను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి జి.రామిరెడ్డి శనివారం పరిశీలించారు. మండలంలో రేషన్ కార్డుల వెరిఫికేషన్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా సరైన సమాచారాన్ని సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వి.ప్రవీణ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి జి.దయాకర్‌లు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

దుగ్గొండి, జనవరి 18, ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటివని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల బాబు అన్నారు. మండల కేంద్రంలో శనివారం



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు అండగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలిపాక బుచ్చయ్య, కొమ్మ లక్ష్మయ్య, కొలగాని రవి, జన్ను రవి, గ్రై, రవీందర్, ఏరుకొండ కొమురయ్య, అడుప బుచ్చయ్య, పులి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి జడ్పిహెచ్ఎస్‌లో కరెంట్ మోటర్ అపహరణ

నల్లబెల్లి, జనవరి 18, ప్రభాతవార్త

మండల కేంద్రం నల్లబెల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గుర్తుతెలియని దుండగులు కరెంటు మోటర్‌ను అపహరించిన సంఘటన శనివారం నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు 11-01-2025 నుండి



17-01-2025 ప్రభుత్వం సంక్రాంతి పండుగ సెలవులు ప్రకటించినందున పాఠశాల మూసివేయడం జరిగిందని, తిరిగి 18-01-25న పున: ప్రారంభం కాగా పాఠశాలలో మధ్యాహ్న వంట చేసే కార్మికులు మోటర్ వేసే ప్రయత్నం చేయడంతో నీళ్ల మోటర్ ఆన్ చేసే ప్రయత్నం చేయగా మోటర్ నీటిలో లేదని ఎవరో అపహరించినట్లు వారు గుర్తించారు. దీంతో పాఠశాల శుభ్రత కోసం, వంట నిర్వాహణ కోసం సహకరించే మోటర్ లేకపోవడంతో పిల్లలు నీటి కోసం ఇబ్బందులు పడినట్లు వారు పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## మానుకోట ఉద్యమకారుల సమావేశం విజయవంతం చేయాలి

నెక్కొండ, జనవరి 18, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారుల యొక్క సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం కోసం వాటి పరిష్కారం కోసం నేడు 19వ తేదిన మానుకోటలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సమావేశానికి రాష్ట్ర అద్యక్షులు డా.సీమ శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి విచ్చేయనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నెక్కొండ మండల శాఖ అధ్యక్షులు కొత్త సంపత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డా అన్ని యాదగిరి, ముడుసు కొమ్మాలు, సదానందం, పరకాల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో మొక్కజొన్న పంట ద్వంసం

చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త

మొక్కజొన్న పంట ద్వంసమైన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నెలకొంది. బాధితుడు చల్లా రాఘవరెడ్డి తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. తాను ఇదే గ్రామానికి చెందిన అందె శంకర్‌కు చెందిన ఎకరంన్నర భూమిని గత ఆరు సంవత్సరాల నుండి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నానన్నారు. కాగా తనవద్ద నుండి అవసరం నిమిత్తం రూ.2లక్షల55వేలు శంకర్ అప్పుగా తీసుకున్నాడన్నారు. పలుమార్లు డబ్బులు అడిగినా ఇవ్వలేదన్నారు. ఈ క్రమంలో ఈ నెల 17న ఎవరు లేని సమయంలో శంకర్ అతని భార్య స్వరూపలు మొక్కజొన్న పంటను సుమారు 20గుంటల మేరా ద్వంసం చేశారన్నారు. వీటి విలువ సుమారు 50వేలు ఉంటుందన్నారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని బాధితుడు శనివారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదవారి ఇంటి కల నెరవేరింది

బచ్చన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త :

ప్రతీమండలంలో ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణం చేస్తున్నట్లు గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడం గొప్ప విషయమని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండలకేంద్రంలో



ఇందిరమ్మ ఇల్లు మోడల్‌హౌస్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజాపాలనలో ఇండ్లకోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదాడి ఇంటికి వెళ్లి అధికారులు సర్వే నిర్వహించారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కండిషన్లు ఏమీ లేవని పేదవారైనా ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, పేదవారి ఇంటికల నెరవేర్చడమే సీఎం రేవంత్‌రెడ్డి, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి లక్ష్యం అన్నారు. పదేళ్లు ఇండ్లకోసం, రేషన్‌కార్డుల కోసం ఎదురుచూసి ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నేలకూల్చి ఆ నేలపై ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించబోతున్నారని తెలియజేశారు. గత పదిఏళ్ల నుండి రేషన్‌కార్డులు రాక ప్రజలు ఇబ్బందులకు గురైన పట్టించుకునే నాధుడే లేడని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుల ప్రక్రియ కొనసాగుతుంది ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు వస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు నల్లనాగుల వెంటచారి, మాసపేట రవీందర్ రెడ్డి, దాచేపల్లి నర్సింగరావు, గణపురం నాగేష్, ఎద్దు హరిష్, నల్ల మహేందర్, గిద్దల రమేష్, గుర్రపు బాలరాజు, వద్ది ఎల్లయ్య, అల్వాల ఎల్లయ్య, పర్వతం యాదగిరి, ఉపేందర్ రెడ్డి, కొక్కలకొండ బాబు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పంట కాలువ పరిశీలన..

రఘునాథపల్లి, జనవరి 18 ప్రభాతవార్త :

స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం నవాబుపేటకు వెళ్లే 6ఎల్ కాల్వను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు శనివారం నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 6ఎల్ కాలువ మొత్తం చెట్లతో మట్టితో నిండిపోయిందని, ఎమ్మెల్యే సమాచారం ఇవ్వగా వెంటనే అధికారులకు చెప్పిచెట్లను మొత్తం తీసివేసి కాల్వ ద్వారా పంటనీరు అందించాలని అధికారులకు ఆదేశించారని అన్నారు. అలాగే ఎ గ్రామానికి ఏక్కడి నుంచి నీళ్లు పోవాలో ప్రతి కాలువను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువనాయకులు లోనే శ్రావణ్, గూడెల్లి సురేష్, గొరిగి భాస్కర్, జోగుగట్టయ్య, డైరెక్టర్ గూడెల్లి మహేష్, వద్లకొండ శివప్రసాద్, పూజరి మదన్మోహన్, బండి వెంకటేశ్వర్లు, నలుగురి భాస్కర్, సమ్మయ్య, భైరగొని సిద్ధులు, నారసింహులు రవి, చందు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## మందకృష్ణ మాదిగపై అవమానకరమైన వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కమలాపూర్, ప్రభాత వార్త:

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు కమలాపూర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రామ్మూర్తి బహిరంగ క్షమాపణ చెప్పాలని



డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయమై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు ఫిర్యాదు చేశారు. గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ నిర్విరామంగా ఉద్యమం చేస్తూ ఏ ఒక్కరోజు కూడా ఇతరులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం గాని, అవమానించడం గాని చేయలేదని మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులకు అందరికి క్రమశిక్షణ నేర్పించారని అన్నారు. మందకృష్ణ మాదిగ పై చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి బహిరంగ క్షమాపణ కోరాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన పరిస్థితి వస్తుందని ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ, ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల రమేష్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా నాయకులు నద్దునూరి ప్రసాద్ మాదిగ పాల్గొన్నారు.

## "వార్త" ప్రతి అక్షరం ప్రజల కోసమే -- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి సమాచారం అందిస్తూ పరిష్కార దిశగా ప్రచురించబడే ప్రతి అక్షరం ప్రజల కోసమే అనే విధంగా "వార్త" పత్రిక పనిచేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. శనివారం వార్త దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన నివాసం లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజా సమస్యలకు సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా పాత్రికేయులు పని చేయాలన్నారు. పత్రికలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇచ్చే సమాచారం సరైనదిగా ఉండాలని కోరారు. తప్పుడు సమాచారాలతో మంచి జరగాల్సింది కాకుండా, చెడు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యం శంకర్, పెంతల సంపత్, కుంబోజి కరుణాకర్ చారి, నామతాబాద్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి అక్కనపెల్లి ఉపేందర్, నాగుల వంశీ గౌడ్ పాల్గొన్నారు.



## గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం కోరెం గ్రామంలో శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు బోయినిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆధ్వర్యంలో కోరెం ప్రాథమిక పాఠశాల యందు మహిళా సిబ్బంది పింకిల్‌యాదవ్ ద్వారా బోయినిపల్లి మండల పోలీస్ అక్క ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో విద్యార్థిని, విద్యార్థులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 100 డయల్ ప్రాధాన్యతను వివరించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్, ఎవరైనా ఆకతాయిలు ఏడిపిస్తే షీ టీం నెంబర్ 8712656425 కి గాని ఫోన్ చేయాలని తెలిపారు.